సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 14, మార్చి 2025 8 పేజీలు



## సీతారామ పూర్తయితే 7 నుండి 8 లక్షల ఎకరాలకు సాగునీరు

- 25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం
- రూ.10 వేల కోట్లతో రైతు బంధు అందిస్తున్నాం
- సీతారామ టన్నెల్ పనుల పరిశీలనలో మంత్రి తుమ్మల





7లో



# హోలీ..
## కుల'మతాల ఖేలీ...!

వివరాలు 2లో..

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- రంగుల పండుగగా పిలువబడే హోలీ భారతదేశంలోని ప్రధాన పండుగలలో ఒకటి. ఇది ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వస్తుంది కనుక దీనిని హోలీ పౌర్ణమిగా జరుపుకుంటారు. ఈ వేడుక భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో ఐదు రోజుల పాటు మరి కొన్ని ప్రాంతాల్లో 16 రోజుల పాటు కొనసాగుతుంది. ఈ హోలీ ముందు రోజు చోటీ హోలీ అనే ఆచారంతో ప్రారంభమవుతాయి తరువాత హోలికా దహన్ జరుపుకుంటారు. మరుసటి రోజు, ప్రజలు రంగులతో ఆడుకోవడం, నృత్యలు చేస్తూ జరుపుకుంటారు.దీని సారాంశం ఐక్యతకు ప్రతీకగా, ఈ పండుగ సామాజిక అడ్డంకులను ఛేదించి, కులం, మతం, హోదాతో సంబంధం లేకుండా ప్రజలను ఒకచోట చేర్చుతుంది. ఇది వసంతకాలం రాకను సూచిస్తుంది, సానుకూలత, పునరుద్ధరణను వ్యాపింపజేస్తుంది. ఈ పండుగ ప్రజలందరు ఆనందంగా కలిసి ఉండటం, క్షమించే స్ఫూర్తిని పెంపొందిస్తుంది, ఇది కొత్త బంధాలను బలోపేతం చేస్తుందని ప్రజలు నమ్ముతారు. ఈ పండుగని పురాణాల ప్రకారం కొందరు కొన్ని కొన్ని ఆచార నమ్మకాల ద్వారా జరుపుకుంటారు వాటిలో ఇవి కొన్ని...



# ఫైర్ శాఖ
## విధుల పట్ల నిర్లక్ష్యం..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ : ఫైర్ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.కూసుమంచి మండలం కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా అగ్ని ప్రమాదాలు,విపత్తులు సంభవిస్తే వెంటనే స్పందించే విధంగా ఫైర్ స్టేషన్ కు సిబ్బందిని కేటాయించారు.కానీ అప్రమత్తంగా ఉండాల్సిన ఫైర్ సిబ్బంది సాయంత్రం ఐదు గంటలు దాటితే సర్వీస్ యూనిఫామ్ తీసేసి బనియన్లు మీద నిర్లక్ష్యం వహిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లాల్సిన సిబ్బంది తాత్సారం చేస్తున్నారు.అప్పటికప్పుడు తయారై వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది.ఇక వారి స్టేషన్ లో అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు ప్రజలలో వినిపిస్తున్నాయి.సెల్ ఫోన్ లో బాతకాహానిలు,రీల్స్ చూస్తూ టైం పాస్ చేస్తున్నారు. దీనిపై అగ్నిమాపక శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాట గా మరిందనేది జగమెరిగిన సత్యం.ఇటీవల జరిగిన పలు అగ్ని ప్రమాదాల్లో సహితం పూర్తిగా దహనమైన తర్వాత ఫైర్ ఇంజన్ వెళ్లినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# బాండు అన్నారు
# బ్యాండ్ వేసారు

- బహుళజాతి కంపెనీ పేరుతో బడామోసం
- అరాకొరా దిగుబడితో రైతుల దిగాలు
- మొక్కజొన్న సాగుచేసి మోసపోయిన రైతులు
- నష్టపరిహారం ఇప్పించాలని వేడుకోలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) : మేము ఇచ్చే మొక్కజొన్న విత్తనాలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు. కావలసిన పెట్టుబడి మేమే పెడతాము లెక్కలు తర్వాత చూసుకుందాంలే అన్నారు. సీన్ కట్ చేస్తే పంటకాలం ముగిసాక వచ్చిన అరాకొరా దిగుబడి చూసి రైతులు నిలదీయడంతో మాకేమీ సంబంధం లేదంటూ ఆదివాసి రైతులను నట్టేట ముంచి జారుకున్నారు. చర్ల మండలం తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఉయ్యాల మడుగు, చెలిమెల గ్రామాలకు చెందిన గిరిజన రైతులు ఈ ఏడాది బాండు మొక్కజొన్న సాగు చేసి మోసపోయారు. ఆర్ కొత్తగూడెం గ్రామానికి చెందిన ఒక ప్రముఖ వ్యక్తి, అంజనాపురం గ్రామానికి చెందిన మరొక వ్యక్తి కలసి సీజన్ మొదటిలో ఒక ప్రముఖ బహుళ జాతి కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలతో బాండ్ పద్ధతిలో సాగు చేస్తే ఎకరానికి నాలుగు నుండి ఐదు టన్నుల దిగుబడి వస్తుందని, టన్నుకు అత్యధికంగా 36 వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికి ఉయ్యాల మడుగు చెలిమెల గ్రామాలకు చెందిన గిరిజన రైతులతో 50 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయించారు.

2వ పేజీలో...

## ఇల్లందులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)-** తెలంగాణ ఆడబిడ్డ,సంస్కృతి సంప్రదాయాల ప్రతీక జాగృతి అధ్యక్షురాలు, ప్రస్తుత శాసనమండలి సభ్యురాలు మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకను భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ ,టీబీజీకేఎస్ ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాయకులు రంగనాథ్ టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ కేక్ కట్ చేసి కవితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల పార్టీ నాయకులు ఎస్కే ఘాజీ, పట్టణ కమిటీ గిన్నారపు రాజేష్,సోషల్ మీడియా ఇన్చార్జి, సత్తాల హరి కృష్ణ, పట్టణ నాయకులు చాంద్ పాషా, నారపాక వసంత , బజారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు కోరం కనకయ్య హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో, ఇష్టం లేని వ్యక్తులపై వాహనాలపై రంగులు చల్లవద్దని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బైకులపై కార్లలో గుంపులు గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘూతం కల్పించవద్దని ఆయన కోరారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గారపాటి సూర్య అనురాధ దంపతులు



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా గురువారం హైదరాబాదులోని కవిత నివాసంలో జిల్లా మాజీ దిశా కమిటీ సభ్యులు, ఫీడ్ దా నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, ప్రజా నాయకుడు గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గారపాటి సూర్య అనురాధా దేవి దంపతులు మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలుగా ఆడపడుచులను ఒక తాటిపై నడిపించడంలో కవిత ఎనలేని సేవలను అందించారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఉద్యమ పోరాటాలలో తండ్రికి తగ్గ తనయగా ప్రజా సంక్షేమానికి బాటలు వేశారని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వంలో జాగృతి ద్వారా ఆడపడుచులకు అన్ని విధాల మేలు జరిగిందని గుర్తు చేసుకున్నారు..

## ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

### బిఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు

### భూ సేకరణ అధికారికి వినతిపత్రం అందజేత



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ ప్రత్యేక అధికారిణి సుమకు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మణుగూరు సొసైటీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. గురువారం పట్టణంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ప్రభుత్వ, సింగరేణి అధికారులు పిసా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభలో భూ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజి, ఆర్అండ్ఆర్, శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తిర్లాపురం, రామానుజవరం రెవెన్యూ గ్రామాల భూభాగంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ విస్తరణ చేయడం వలన గిరిజనులు, గిరిజనేతర రైతుల జీవనాధారమైన భూములను కోల్పోతున్నారని తెలిపారు. ఈ భూముల్లో రెండు పంటలు పండే వ్యవసాయ భూములు అధికంగా ఉండడంతో రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఓసి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్నటువంటి గిరిజన గిరిజనేతర రైతులందరికి తగిన ఉపాధి అవకాశాలు, మెరుగైన ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, పదం శ్రీనివాస్, జావిద్ పాషా, జక్కం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ఇల్లందు సాహితి డిగ్రీ కళాశాల ప్రభంజనం



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)-** కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5వ సెమిస్టర్ ఫలితాల్లో ఇల్లందు సాహితి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ తెలిపారు.వీరిలో బీఎస్సీ ఎంపీసీఎస్ లో సయ్యద్ హాజీరా 8.91, బి ఉజ్వల 8.83, ఎస్.కె తస్వీర్ తబుసం 8.69, ఎస్.కె సమీరా 8.59, జి స్వాతి 8.22 ఎస్.జి. పి . ఏ పాయింట్లు సాధించారన్నారు.అదేవిధంగా బి ఎస్ సి బి జెడ్ సి లో జి పల్లవి 8.86, పి ప్రమీల 8.70, కే రితిక 8.50, డి నవ్య 8.48, ఎస్కే షరీఫా సుల్తానా 8.43, పి శ్రావణి 8.27, ఏం మని చందన 8.22, ఎస్కే సారా తబసుమ్ 8.21, ఎస్.జి. పి . ఏ పాయింట్లు సాధించారన్నారు. అదేవిధంగా బీకాం లో ఈ ప్రవళిక 8.70, కీర్తి ప్రజాపత్ 8.69, ఎండి సన 8.34, ఎస్ కే సాదియా తస్వీర్ 8.29, తృప్తి అగర్వాల్ 8.28, డి ముక్తానందిని 8.09, ఆర్ స్పందన 8.07, పి హేమంత్ కుమార్ 8.02 ఎస్.జి పి . ఏ పాయింట్లు సాధించి సాహితి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను వారు ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.దామోదర్ రావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పది లక్షల ఎకరాల భూస్వాముల భూములను పేదలకు పంచిపెట్టిన ఘనత సిపిఐ దే

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య





**ఇల్లందర్ టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** 10 లక్షల ఎకరాల భూస్వాముల భూములను పేదలకు పంచి పెట్టిన ఘణత ఎర్రజెండా పార్టీ దేనని,పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండే నని,ఈ ప్రాంతంలో భూములను పంచిన చరిత్ర సిపిఐ దేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య అన్నారు. ఇల్లందు పట్టణ సిపిఐ 15వ శాఖ మహాసభ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.15వ శాఖ మహాసభ నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టులు విశాల దృక్పథం కలిగి ఉంటారని.సిపిఐ పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదని ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగం మన ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు భూములు పంచిపెట్టి వ్యవసాయ కూలీలు రైతాంగ పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఎర్రజెండా పార్టీదని సిపిఐదని కొనియాడారు.తర్వాత కాలంలో ఎత్తుగడల పేరుతో ఎర్రజెండా పార్టీలుగా కొన్ని సంస్థలు ఏర్పడినా అవి చివరకు ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని పేద,మధ్యతరగతి ప్రజలు.అనేక రకాల సమస్యలతోసతమతమవుతున్నారని వారి తరఫున పోరాడి సమస్యలు పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సభలో 13మందితో నూతన శాఖ సభ్యులను ఎన్నుకొన్నారు.శాఖ కార్యదర్శిగా ప్రసాద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా బోడ రవిని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు ఈ మహసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ రావు, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బొల్లి కొమరయ్య,ప్రసాద్,షెక్ వళి, చెరుకు సారయ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు కమటం చంద్రకళ,శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు





### రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్

### కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. ఈ జూమ్ సమీక్ష సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ అశ్వరావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ కు హబ్ గా ఉందని అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయనికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. దానికిగాను ఏ కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ లాభం చేకూరుతుందో తగిన నివేదికల సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్ కు సూచించారు.

## ఇల్లందు ఏరియా బిసి లైజనింగ్ అధికారి నాగ శేషుకు ఘన సన్మానం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా పని చేస్తున్న నాగశేషు ను బీసీ అసోసియేషన్ లెజెన్ ఆఫీసర్ గా నియమించిన సందర్బంగా కోయగూడెం పిట్ ఆఫీస్ ఆవరణ కళ వేదికనందు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమం లీలా కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఇల్లందు బీసీ అసోసియేషన్ కమిటీ వారు గజమాల తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి కార్యదర్శి యస్. వి.యస్.యన్. రాజు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నిరీక్షణ కాంగ్రెస్ పార్టీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మేనేజింగ్ డైరెక్టర్ బాలరాం నాయక్ కృషి ఫలితంగా యావత్ సింగరేణి అన్ని ఏరియా లలో లెజెన్ ఆఫీసర్ లను నియమించు కోవడం జరిగినది రాజు అన్నారు. ఈ సందర్బంగా బలరాం నాయక్, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలియజేసారు. త్వరలోనే అసోసియేషన్ బలోపేతానికి, కమిటీలు వేసుకుంటామని, అసోసియేషన్ కోసం కార్యాలయాని కూడా ఏర్పాటు కుంటా మని అన్నారు. ఉపాధ్యక్షులు సాంబయ్య మాట్లాడు తు అసోసియేషన్ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాము అని అన్నారు. చీఫ్ గెస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు మాట్లాడుతూ లెజన్ ఆఫీసర్ కోయ గూడెంలో పని చేస్తున్నా నాగశేషుకి లెజెన్ ఆఫీసర్ రావటమ్ శుభపరిణ మము అని కొనియాడారు. కార్మికుల సమస్య లను తన దృష్టికి తీసుకు వస్తే న్యాయపరముగా పరిష్కరిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షులు, పులి పూర్ణచందర్ రావు. ట్రజరర్ యాదగిరి,కోయగూడెం మేనేజర్ శ్రీ సవౌరభ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివశంకర్. యస్సి, ఎస్టీ లెజెన్ ఆఫీసర్ వుడేం బ్రమ్మం,యస్ ఓ శ్రీకాంత్, ఏఐటీయూసీ నుండి వెంకటేశ్వర్లు సర్వర్. ఐఎన్టియుసి నుండి అశోక్,భూక్యా నాగేశ్వరావు, బాసు,సూరి,నాగేశ్వరావు,చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యార్లగడ్డ భాస్కరరావు 60వ జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎర్రజెండా సభ్యులు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -** ఉద్యమాల వీరుడు.పోరాట యోధుడు మాట ఇస్తే మడెం తిప్పని మహానాయకుడు యార్లగడ్డ భాస్కరరావు 60వ జయంతి వేడుకలు మల్లారం గ్రామ సమీపంలో ఉన్న విప్లవ నగర్ లోని యార్లగడ్డ భాస్కర్ రావు స్తూపం వద్ద బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి, యార్లగడ్డ భాస్కరరావు తనయుడు యార్లగడ్డ మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యార్లగడ్డ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేదవారికి గూడు వసతిని కల్పించి పేద వారి సమస్యల పరిష్కారం కోసం వెనక్కి తగ్గని పోరాటాలు నిర్వహించి ప్రజల నాయకుడిగా ప్రజల హృదయాలలో చిరస్థాయి ముద్రను వేసుకున్న యార్లగడ్డ భాస్కరరావు అమరజీవి అని వక్తలు అన్నారు. ఈ క్రమంలోనే సిపిఐ పార్టీ జెండాను మండల కేంద్రంలోని నడిబొడ్డున ఆవిష్కరణ చేసి ఎర్రజెండా నీడలో ఎంతోమంది పేదలకు న్యాయ పక్షాన నిలబడిన మహా యోధుడు యార్లగడ్డ అని అన్నారు. పార్టీ ప్రతి కార్యకర్త ఆయన ఆశయ సాధన కోసం పనిచేసే పేదల సమస్యల పరిష్కారం కోసం నడుంబించాలని పలువురు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పోలీసు లాఠీల దెబ్బల రుచి చూసి మండలంలో ఉద్యమానికి ప్రాణం పోసిన యార్లగడ్డ భాస్కరరావు సిపిఐ పార్టీ జెండాల రెపరెపల లో ఆయన బింబం కనిపిస్తుందని అన్నారు మండల పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన ఉద్యమ నేత స్నేహ సీరియల్ యార్లగడ్డ భాస్కరరావు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సీనియర్ నాయకులు తంగేళ్ళ ముడి శివకృష్ణ, సయ్యద్ జానీ, దొంగ లక్ష్మీ నారాయణ, కోయిలంపాటి వెంకటేశ్వరరావు, పదం విజయలక్ష్మి, నల్లా ప్రసాద్, మండల మహిళా సంఘం సభ్యులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంతో యువతకు చేయూత

### యువత స్వయం శక్తితో బలపడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

### సద్వినియోగం చేసుకోవాలని కోరిన మంగీలాల్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర యువతకు రాజీవ్ యువ వికాసం పథకంతో ఆర్థిక చేయూత నివ్వనుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ తెలిపారు.యువతకు ఆర్థిక సావలంబన కొరకు 6 వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్తో రూపుదిద్దుకుందన్నారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 5 వరకు నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తుల స్వీకరణ చేపట్టనుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన లబ్ధిదారుల ఎంపిక, జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయనుందన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందివనుందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంతో 5 లక్షల మంది ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ యువతకు ప్రయో జనం కలుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారు. యువత స్వయం శక్తితో ఎదగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని పేర్కొన్నారు.సొంతంగా ఉపాధి ప్రారంభించాలని కలలు కనేవారికి ఇది భరోసా కల్పించే అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంగీలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమనికి హాజరైన టీడీపీ నేత ముద్రగడ వంశీ



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం మూడు తండా వస్తావులు టీడీపీ సీనియర్ నేత మూడు వెంకటేశ్వర్లు గత వారంలో స్వర్గస్థులవగా గురువారం వారి స్వగ్రామంలో జరిగిన దశదిన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ హాజరై వారి చిత్తపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ మూడు వెంకటేశ్వరలు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులని వారందరికీ ఆదర్శంగా ఎందరో నాయకులు పార్టీ మారినప్పటికీ కీర్తిశేషులు మూడు వెంకటేశ్వర్లు పార్టీని అంటూ పెట్టుకుని ఉన్నారని అలాంటి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని, వారు ఈ ప్రాంతంలో ఎంపీటీసీగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడ్డారని, ఇక్కడ ప్రజలకు చాలా సేవలందించి ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారని ముద్రగడ వంశీ అన్నారు, మూడు కుటుంబ సభ్యులైన వారి కుమారుడు కృష్ణ కూడా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని వారికి వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వంశీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, సీనియర్ టీడీపీ నాయకులు శ్యామ్ తీవారి, కారు నర్సన్న, మాటేలా రత్నాకర్,శ్యామ్ సుందర్, అయ్యోరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

### గరుడ ప్రసాదం కోసం బార్లు తీరిన భక్తులు..

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాళ్ళురి వంశస్థులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు ఈనెల 17వ తేదీ వరకు కొనసాగుతాయి. శుక్రవారం రాత్రి 10 గంటలకు స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాడు సుప్రభాత సేవ, ఆరాధన, బాలభాగ నివేదన, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ట నిత్య పూర్ణాహుతి, ధ్వజారోహణము, పరిహారం మహా నివేదన తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. సంతానం లేని వారికి గరుడ ప్రసాదము అందజేశారు. సంతానం కోసం తపించే స్త్రీలు ప్రసాదం స్వీకరించడం ద్వారా సంతాన ప్రాప్తి జరుగుతుందని అర్చకులు తెలిపారు. గరుడ ప్రసాదం కోసం దంపతులు బారులు తీరి ప్రసాదాన్ని స్వీకరించారు. బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాల్లో కాళ్ళురి వంశస్థులు కాళ్ళురి శివరాజ్ బాబు- కృష్ణప్రియ దంపతులు పాల్గొని పూజాతంతు నిర్వహించారు.

## హెచ్ఏంవి, ఎల్ఏంవి శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ బి.సి. యువతీ యువకులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట్ హైదరాబాద్ నుండి ఉచిత డ్రైవింగ్ కోర్సులో హెచ్ ఏం వి (హెవీ మోటారు వాహనం) ఎల్ఏంవి (తేలికపాటి మోటారు వాహనం) శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానించుచున్నది. ఈ డ్రైవవింగ్ హెచ్ ఏం వి, ఎల్ ఏం వి శిక్షణ కాలం వ్యవధి 38 రోజులు ఉంటుంది. ఈ శిక్షణ పూర్తయిన తర్వాత, సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుంది. అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం హకీంపేట, హైదరాబాద్ లోని టిఎ, జెడ్ ఎస్ టి సి (టీజీర్టీసీ ) ద్వారా అందించబడుతుందన్నారు. అభ్యర్థులు 8వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని వారి వయసు 18 నుండి 45 సంవత్సరాల వరకు (ఎల్ ఏం వి ) కొరకు, 20 నుండి 45 సంవత్సరాల వరకు (హెచ్ ఏం వి ) కొరకు అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఎల్ ఎల్ ఆర్ తో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ బి.సి. యువతీ యువకులు అభ్యర్థులు దరఖాస్తు, పత్రాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయలో ఈనెల 15నుండి 31 సాయంత్రం 05:00 గం ల వరకు పూర్తి సర్టిఫికెట్లు సమర్పించవలసినదిగా మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ హైదరాబాద్ లేఖ ద్వారా తెలియజేసినారన్నారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి యువకులు, ట్రాన్స్ జెండర్లు వినియోగించుకోవలసినదిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇ. ఇందిర తెలియజేసారు.

## హెూలీ పండుగనుప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### డి.ఎస్.పి రవీందర్ రెడ్డి.



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)-** మణుగూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో హెూలీ పండుగ సందర్భంగా డి.ఎస్.పి వంగా రవీందర్ రెడ్డిప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ వేడుకలనుప్రశాంతంగా నిర్వహించు కోవాలనిసూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి రోడ్లపై ప్రయాణికులకు ఇబ్బంది కలగజేయరాదని,అలాగే రోడ్డుమీద వెళ్లే సంబంధంలేని, అపరిచిత వ్యక్తులపై రంగులు చల్లకుడదు అని హెచ్చరించారు. హానికరమైన రసాయనాలు కలిగి ఉన్న రంగులను ఉపయోగించువద్దని, నీటి బెలూన్స్ని, గాజు పొడిని కలిపిన నిషేధించబడినటువంటి హానికరమైన వాటిని వాడరాదని సూచించారు. హెూలీ జరుపుకున్న అనంతరం గోదావరిలోకి, చెరువులోకి, బావుల్లో ఈతకు వెళ్లేవారు నీటిలో లోతు తెలియక మునిగిపోయి మృత్యువాత పడే అవకాశాలు ఉంటాయి కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. తల్లిదండ్రులు మీ పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటించండి పండగ రోజున నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

# సీతారామ పూర్తయితే 7 నుండి 8 లక్షల ఎకరాలకు సాగునీరు

**-25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం.**

**- రూ.10 వేల కోట్లతో రైతు బంధు అందిస్తున్నాం, - సీతారామ టన్నెల్ పనుల పరిశీలనలో మంత్రి తుమ్మల.**








**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సీతారామ ప్రాజెక్టు కాలువలు, టన్నెల్స్ పూర్తయితే ఉమ్మడి జిల్లాలో 7 నుండి 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు గోదావరి జలాలు అందనున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని యాతాలకుంట సమీపంలో నిర్మిస్తున్న సీతారామ కాలువ 10 నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. టన్నెల్ లోపలకు అధికారులను వెంట పెట్టుకుని తుమ్మల స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వెళ్ళడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 25 లక్షల మందికి రూ.21 వేల కోట్లతో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేశాం అన్నారు. అదేవిధంగా రూ.10 వేల కోట్లతో రైతు బంధు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. రూ.11 వందల కోట్ల బోనస్ కు గానూ ఇప్పటికే రూ.900 కోట్లు అందజేయగ మరో రూ.200 కోట్లు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే సత్తుపల్లి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, అన్ని రంగాల్లోనూ ఇంత అభివృద్ధి చెందిన ప్రాంతం రాష్ట్రంలోనే ఎక్కడా లేదని, ఆ అభివృద్ధిలో పాలుపంచుకున్న తనకు ఈ అంశం గర్వంగా ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఏ ప్రాజెక్టును నమ్ముకున్న ఏదో ఒక నాటికి ఎండిపోతున్నాయని, వీటి నుంచి శాశ్వత పరిష్కారం జీవనది గోదావరి ఒకటేనని భావించి, సీతారామ ప్రాజెక్టును రూపొందించామన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు ఈ ప్రాజెక్టు వరప్రదాయని అని జిల్లా అంతట సాగునీరు అందేలా ప్రణాళిక రూపొందించినట్లు తుమ్మల చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సర్వతో ముఖాభివృద్ధి కోసం దివంగత ముఖ్యమంత్రి వెంగళరావు నుంచి తన వరకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే జిల్లాకు గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారులు కూడా అన్ని మార్గాల్లో అందుబాటులో ఉన్నాయని, జగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వరకు మరో రహదారికి ప్రతిపాదనలు జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అంతా వ్యవసాయ రంగానికి ఉంటుందని రైతులంతా హార్టికల్చర్ సాగుపై దృష్టి సారించి ఆర్థిక సుస్థిరత సాధించాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడం తన స్వప్నమని జిల్లా రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచే ఈ ప్రాజెక్ట్ కోసంఅన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ఈ ప్రాజెక్టుకు ప్రజలు భూసేకరణ సహకరించారని, వారికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టు పనులు పూర్తిచేసి గోదావరి జలాలు అందజేస్తామని పేర్కొన్నారు లంక సాగర్ ప్రాజెక్టు కూడా చెరువుల ద్వారా గోదావరి జలాలు అందుతాయన్నారు. భూసేకరణ పరిహారం అందజేయడంలో కుటుంబ కలహాలు ఉన్నవారికి సాగులో ఉన్న రైతు ఖాతాలో పరిహారం జమ చేసి పనులు చేయాలన్నారు. భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అప్రమత్తంగా ఉంటూ భూ సేకరణ నష్టపరిహారం వ్యవహారం పూర్తి చేయాలని ప్రాజెక్ట్ పనులు ఎక్కడ ఆగడానికి వీలులేదని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్థాయి అధికారులు వచ్చినప్పటికీ కొందరు తహసీల్దారులు హాజరు కాకపోవడం విచారకరమని ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. రెండు జిల్లాలకు చురుకైన కలెక్టర్లు ఉండడం జిల్లా ప్రజల అదృష్టమని వారి సహకారంతో అన్ని రకాల సమస్యలను పరిష్కరించకోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు ముజామిల్ ఖాన్, జితేష్ వి పాటిల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి ఆర్ డి ఓ రాజేందర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయకుమార్ సహా పలువురు నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు హోళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు

**-తెలిపిన డాక్టర్ వేము గంగరాజు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 13 :**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు హెూళీ పండుగ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు అనంతరం గంగరాజు మాట్లాడుతూ ఈ హెూళీ పండుగ ను ప్రతీ ఇంట ఆనందోత్సవాలతోపిల్లా పాపలతో కుటుంబ సభ్యులు అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

రేషన్ బియ్యం తరలి స్తున్న రెండు లారీలను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్న సంఘటన గురువారం అర్ధరాత్రి తనికెళ్ళ సమీపంలో జరిగింది...వివరాలు ప్రకారం ప్రజా పంపిణీ కి సంభందించిన రేషన్ బియ్యం ఎన్కూర్ మండల ప్రాంతం నుండి సుమారు485 టిక్కుల రేషన్ బియ్యం లోడ్ తో మండల పరిధిలోని తనికెళ్ళ సమీపంలో ఓ ధాభ వద్దకు వచ్చిందని,ఖమ్మం ప్రకాశ్ నగర్ ప్రాంత%శీ% నుండి 600 టిక్కిల లోడ్ తో అదే దాభ వద్దకు బుదవారం అర్ధరాత్రి వచ్చి ఒకే బండిలో లోడ్ వేసే క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు వేంకటేశ్వర్లు బృందం దాడి చేసి లారీలను స్వాధీనం చేసుకున్నారు.సుమారు వాటి విలువ 10లక్షల రూపాయల వరకు వుంటుందని అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## 57వ డివిజన్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విస్తృత పర్యటన



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మం నగరంలోని 57వ డివిజన్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శుక్రవారం 57 డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. కార్పొరేటర్ రఫీదా బేగం, ముస్తఫా డివిజన్ ప్రజలు కలిసి కమిషనర్ కు వివరించారు. ప్రైమరీ స్కూల్, హై స్కూల్, అంగన్వాడీ స్కూల్, స్కూల్ డైనింగ్ టేబుల్ చైర్స్, డిజిటల్ బోర్డు , డ్రైనేజి లు, సీసీ రోడ్స్ ను కమిషనర్ పరిశీలించి, అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ముస్తఫా, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ ప్రసాద్ , సెక్రటరీ బట్టు స్టాలిన్, వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్, రాజా పరుశరామ్, మలేష్, మస్తాన్, మోహన్, రవీందర్, భద్రం, మౌలాలి, యాకుబ్, వజీర్, అలియా, కనకరాజు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీకి అనువైన స్థలం తరుణి హాట్

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**





ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీకి అనువైన స్థలం ధరణి హాట్ అని దయాకర్ రెడ్డి అన్నారు ఏదులాపురం మున్సిపాలిటికి ప్రత్యేక కార్యాలయం లేకపోవడంతో ప్రస్తుతం ఏదులాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే పాలననిర్వహిస్తున్నారు. పరిపాలన సౌలభ్యం కోసం వరంగల్ క్రాస్ రోడ్ లోనితరుణి హాట్ ప్రాంగణంలో మున్సిపాలిటి కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు.మండల ప్రత్యేకాధికారి రమేష్,మున్సిపల్ కమీషనర్ షఫీ ఉల్లా,రాష్ట్రరెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జీ తుంబూరి దయాకర్ రెడ్డి,మంత్రి పీఏ రఘురాం రెడ్డిలు తరుణిహట్ ప్రాంగణాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడారు. మున్సిపాలిటిలో ఎల్ఆర్ఎస్,జనణ,మరణ ధృవపత్రాలు,ఇంటి అనుమతులు,ఇంటి పన్నులు,అధికారులకు సంబంధించిన విధులు,ప్రజలకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారు అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అవసరం అయిన సర్టిఫికెట్లు వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అతి తొందరలోనే మున్సిపాలిటి కార్యాలయాన్ని వరంగల్ క్రాస్ రోడ్ లోని తరుణి హాట్ లోకి మార్చనున్నట్లు వారు పేర్కొన్నారు.

## భవిష్యత్తును మలిచే రాజీవ్ యువ వికాసం

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**



యువత సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్తో రూపుదిద్దుకుంది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన, లబ్ధిదారుల ఎంపికజూన్ 2న మంజూరు పత్రాల పంపిణీఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ.3 లక్షలఆర్థిక సాయం 5 లక్షల మంది ఎస్సీ,ఎస్టి, బిసి. మైనారిటీ యువతకు ప్రయోజనం ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారు. సొంతంగా బిజినెస్ ప్రారంభించాలని కలలు కనేవారికి ఇది భరోసా కల్పించే అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

# పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు......

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-పిల్లలు అటవీ క్యాంప్, హైదరాబాద్ పర్యాటక ప్రాంతాల సందర్శనకు ప్లాన్ చేయాలి
-బాలల సదనంలో పిల్లలకు కంప్యూటర్ విద్య అందేలా చర్యలు
-బాలల సదనం పిల్లలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్







ఖమ్మం (సూర్య బ్యూరో): బాలల సదనంలో ఉన్న పిల్లల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బాల సదనం పిల్లలతో ముచ్చటించారు. పిల్లలను క్యాంటీన్ కు తీసుకుని వెళ్లి స్వయంగా భోజనం, స్వీట్ వడ్డించి, వారితో కొంత సమయం ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాల సదనం పిల్లలు ఆహ్లాదకరమైన జీవనం కొనసాగేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లలు ఇటీవలే వెళ్ళిన వండర్ లా అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పిల్లలతో కలిసి భవిష్యత్తులో అటవీ పర్యాటక ప్రాంతం సందర్శిద్దామని, గుడారాలు ఏర్పాటు చేసుకుని రాత్రంతా సరదాగా అక్కడే ఉండే విధంగా కార్యక్రమం ప్లాన్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలల సదనంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసుకొని పిల్లలకు ప్రాథమికంగా కోడింగ్ లాంగ్వేజ్, బ్రౌజింగ్, కెరియర్ గైడెన్స్ కు ఉపయోగపడే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ టూర్ లో భాగంగా టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ ను సందర్శించి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరోద్దీన్, డిసిపియో విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్. కు ప్రత్యేక అభినందనలు......

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్









ఖమ్మం (సూర్య బ్యూరో): మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సత్వరం అందించేందుకు అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రాంగణం లో ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ అందించిన అంబు లెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కామేపల్లి / కారేపల్లి మండలంలోని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను సత్వరం అందించేందుకు ఉపయోగపడే విధంగా ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ క్రింద అంబులెన్స్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ఆర్.ఐ.ఎన్.ఎల్. మాధారం డోలమైట్ మైన్ డీజీఎం, ఇంచార్జ్ మైన్స్ బి.యు.వి.ఎన్. రాజు మాట్లాడుతూ, ఆర్ఐఎన్ఎల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్), కార్పొరేట్ ఎన్విబిలిటీ ద్వారా సమాజంలోని పేదలకు, వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుం టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి, ఆర్. ఐ. ఎన్.ఎల్. - హెచ్.ఆర్.సీనియర్ మేనేజర్ పి. చిట్టి రాజు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించిన జిల్లా ఐసిడిఎస్ పిడి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉత్తమ సేవలు అందించినందుకు గాను అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదు లో అవార్డు పొందిన సత్తుపల్లి ప్రాజెక్టు సిడిపిఓ ఎన్ కనకదుర్గ, ఉత్తమ సూపర్వైజర్ గా యు. మహాలక్ష్మి, అంగన్వాడి టీచర్ గా లక్ష్మి అంగన్వాడి వెల్ఫేర్ గా పద్మ ను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, జిల్లా ఐసిడిఎస్ పిడి ఐ. రామ్ గోపాల్ రెడ్డి, , ఆధ్వర్యంలో ఉత్తమ సేవలకు అవార్డు పొందిన సత్తుపల్లి ప్రాజెక్టు మహిళలను గురువారం పుష్పగుచ్ఛం, జ్ఞాపకను అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పలువురు ఉత్తమ అవార్డు పొందిన మహిళలకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్లు గంగాజలం, వసంత, కమల, భవాని, రజిని, రమాదేవి, సుజాత, పలువురు అంగన్వాడి ఉద్యోగులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టేషనరీ వితరణ



కల్లూరు మార్చి13(సూర్య న్యూస్): మండల పరిధి బత్తులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ సంవత్సరం పరీక్షలకు హాజరుకాబోయే10వ తరగతి, 9వ తరగతి చదువుతున్న సుమారు 35 మంది బాల బాలికలకు ప్రతి సంవత్సరం లాగానే బత్తులపల్లి స్కూల్ పూర్వ విద్యార్థి భూక్యా వినోద్ పెన్నులు, ప్యాడ్లు అందజేశారు.
ఈ సందర్భంగా భూక్యా వినోద్ మాట్లాడుతూ..తను చదివిన పాఠశాలలో తనలాంటి పేద బిడ్డలకు సహాయం చేయడం తమకెంతో సంతృప్తి నిచ్చిందని, బాగా చదివి నలుగురికి ఆదర్శంగా నిలవాలని పే బ్యాక్ సొసైటీ ద్వారా సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తోడ్పాటు అందించాలని అన్నారు. గ్రామస్తులు భూక్యా వినోద్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, రాములు, నవీన్ కుమార్, ఆలు, పూర్వ విద్యార్థి శ్యామ్ తరితరులు పాల్గొన్నారు.

## హెూలీ (Holi) సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు: పోలీస్ కమిషనర్



ఖమ్మం (సూర్య బ్యూరో): హెూలీ (Holi) సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని.. రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ..పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ , మున్నేరు , రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్**

హెూలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు(Wine shops), బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలి

-ఎస్సై దిద్దుకూరి హరిత



కల్లూరు మార్చి13(సూర్య న్యూస్): హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర భంగా మండల ప్రజలకు ఎస్సై హరిత హెచ్చరిక జారీ చేశారు. హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని.. రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ.. పరిచ యం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.
శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు.

**మద్యం దుకాణాలు బంద్**

హెూలీ పండుగ సందర్భంగా నేడు మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు. కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మన ఇళ్ళల్లో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలి**

**-మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి**

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం సూర్య న్యూస్**

మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ తో కలిసి పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మహిళా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అద్భుత పని తీరు కనబరుస్తున్నారని తెలిపారు. సమాజంలో కొంత మంది అమ్మాయిల పట్ల వివక్ష చూపడం మంచిది కాదని అన్నారు.ప్రస్తుత సమాజంలో మహిళలను సమానంగా చూడాలని, మహిళలను పూజించడం పేరుతో ఆర్థిక, వివిధ సామాజిక అంశాలకు దూరం పెట్టడం జరుగుతున్నదని, పూజిస్తాం కాని హక్కులు ఇవ్వం అనేది మంచి ఫలితాలు అందించదని కలెక్టర్ తెలిపారు.ఇంటిలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను పెంచాలని, విద్య, కెరీర్, ఆస్తి వంటి పలు అంశాలలో సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. క్రీడలు, పోలీస్, ఆర్మి, వైద్యం వంటి వివిధ రంగాల్లో కూడా మహిళలు రాణించాలని అన్నారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంచాలని, కూత ర్లకు ఎటువంటి నిబంధనలు పెట్టవద్దని, పూర్తి స్థాయిలో చదివించాలని,









వివాహాలకు తొందర పెట్టవద్దని అన్నారు.కుటుంబంలో భార్య, భర్త సమానమని, ఇద్దరు కలిసి ఇంటి బాధ్యతలు, పనులు పంచుకోవాలని అన్నారు. మహిళలు సొంత అస్థిత్వం పొందాలని కలెక్టర్ కోరారు. తన అమ్మమ్మకు చిన్నతనంలో పెళ్ళి జరిగిందని, పెళ్ళి తరువాత చదువుకొని పీ.హెచ్.డి. వరకు చదివారని, ఆమె చూపిన బాటలో నడిచి తమ కుటుంబం మంచి స్థాయి చేరుకుందని అన్నారు.పురుషులు తమ కోసం మాత్రం ఆలోచిస్తారని, మహిళలు అందరి బాగోగుల గురించి ఆలోచించడం జరుగుతుందని అన్నారు. కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులందరూ ఎక్కడైనా తమ పరిసరాలలో ఆడ పిల్ల పుడితే వెంటనే స్వీట్ బాక్స్ తో వెళ్ళి వేడుకలు జరపాలని అన్నారు. వేలాది సంవత్సరాల నుండి వచ్చే తప్పుడు ఆలోచనలలో మార్పు తీసుకొని రావడానికి మనమంతా మనవంతుగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.లిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరా గాంధీ, మథర్ థెరిస్సా, కిరణ్ బేడీ వంటి మహనీయులు ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు మనమంతా పాటు పడాలని అన్నారు. వైద్య శాఖ తరపున మాతృ మరణాలను తగ్గించేందుకు సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బేటి బచావో, బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బాల సదనం చిన్నారులు, టి.జి.ఎస్.ఆర్.డబ్ల్యూ.ఎస్. డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.మహిళా దినోత్సవం సందర్భంగా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, ఉపాధి కల్పన అధికారి మాధవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ భారతి, కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు తమ అభిప్రాయాలను తెలిపారు.

జిల్లా కలెక్టర్ మహిళల గురించి ఆలోచించి కలెక్టరేట్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారని, ఆడ పిల్లలను, మహిళలను గౌరవించే వ్యక్తి కలెక్టర్ గా రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు. మహిళలను పురుషులతో సమానంగా చూసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు.2024 లో 10/10 జి.పి.ఏ. సాధించిన పదవ తరగతి, ఇంటర్, వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన, ఎన్.సి.సి. విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలను డి.ఆర్.ఓ. పద్మశ్రీ అందజేశారు. అనంతరం మహిళా ఉద్యోగినులను డి.ఆర్.ఓ. ప్రశంసా పత్రం, మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రామ్ గోపాల్ రెడ్డి, కలెక్టరెట్ పరిపాలన అధికారి అరుణ, డిసిపియూ విష్ణు వందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యు సమీన్, మహిళా ఉద్యోగులు, మహిళలు, బాల సదనం పిల్లలు, డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలు కాపాడేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు అధికార్లులు అప్రమత్తంగా ఉంటూ రైతులకు వాస్తవ పరిస్థితులపై సమగ్ర సమాచారం తెలియజేయాలి**

**-సారునీరు వృథా కాకుండా అధికారులు సమన్వయంతో చివరి ఆయకట్టు వరకు నీటి నిర్వహణ చేపట్టాలి**

**-పాలేరు రిజర్వాయర్ సందర్శించి క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

చివరి అయకట్టు వరకు సాగునీరు అందే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు కలిసికట్టుగా రైతుల పంటలను కాపాడేందుకు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా పాలేరు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి సందర్శించి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం, వాటర్ ఇన్ ఫ్లో లెవల్స్, సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు వదులుతున్న జలాల అవుట్ ఫ్లోను పరిశీలించారు. జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం సమస్యలు ఉంటే, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.ఆనతరం కలెక్టర్ తల్లంపాడు గ్రామంలో రైతులతో కలిసి పోలాల్లో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. సాగునీరు కష్టాలు ఏమైనా ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. తల్లంపాడు కాల్వగట్టు నుండి యడవల్లి గ్రామంలోని పోలాలను ప్రత్యేక్షంగా చూసేందుకు రైతు బైక్ పై ప్రయాణించి మిర్చి, మొక్కజొన్న, టమాటా పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెకర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీరు సరఫరా సమర్ధవంతంగా చేసేందుకు నీటిపారుదల, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పంట నష్టాన్ని తగ్గించాలని అన్నారు.ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. సాగర్ క్రింద పంటలు ఎండి పోవడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఆధిలారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి





చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులతో పాటు అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పంటల సంరక్షణకు సాగర్ జలాలు పాలేరు రిజర్వాయర్ నుండి సరఫరా జరుగుతుందని రైతులు ఎవరూ అందోళలన చెందవద్దని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ అదేశించారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి సరిత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# పీఎం కిసాన్ లింక్ ఓపెన్ చేసాడు మూడున్నర లక్షలు కట్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ .....**

సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా మూడు రోజుల క్రితం పీఎం కిసాన్ లింకు రావడం జరిగింది. కిసాన్ రుణం రావడం లేదని ఓపెన్ చేసాడు.సోమవారం సాయంత్రం రెండు లక్షల రూపాయలు మంగళవారం ఉదయం ఒక లక్ష ఏభై వేల రూపాయలు మొత్తం...

మూడు లక్షల యాభై వేల రూపాయలు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా నుండి డబ్బులు మాయం అయినట్టు గమనించాడు. వివరాల్లోకి వెళితే కూసుమంచి మండల కేంద్రానికి చెందిన పుసులూరి ఉపేందర్ చౌదరి, వరి కోత మిషన్ల ఏజెంట్ ఉపేందర్ చౌదరి, మంగళవారం ఉదయం చెన్నైలోని ఉన్న వరి కోత మిషన్ల యజమానులకు అడ్వాన్సు రూపేన కొంత రుణాన్ని చెల్లిద్దామని ఫోన్ పేలో బ్యాలెన్స్ చూసుకొనగా.. ఉదయం బ్యాంకు ఖాతా ఖాళీ అయినది వెంటనే ఖమ్మంలోని సైబర్ క్రైమ్ పోలీస్ లను సంప్రదించి/ సమాచారం అందించాడు. వారు సాంకేతిక పరిజ్ఞానంతో పరిశీలించి సైబర్ నేరగాళు పంపిన పీఎం కిసాన్ లింకు పిడిఎఫ్ రూపంలో ఓపెన్ చేయడం వలన మీ ఖాతా నుండి డబ్బులు కట్టయ్యాయని వివరణ ఇచ్చారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అకౌంట్ లో ఉన్న డబ్బులు వరి కోత మిషన్ల కొరకు అడ్వాన్సుగా పేమెంట్ చెల్లించాలని బ్యాంకులో ఉంచుకొని ఇలా జరిగిందని లబోదిబోమని బోరున విలపిస్తున్నాడు. దీనిపై మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి, మాట్లాడుతూ ఇటువంటి లింక్స్ వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని లేదంటే మీ సేవలో గాని మాకు డేటా వచ్చినప్పుడు మేమే చెప్తామని వివరణ ఇచ్చారు.వాట్సప్ మాధ్యమాల ద్వారా వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని పదేపదే కేంద్ర ప్రభుత్వం మొబైల్ లో డైలర్ టోన్ సమాచారం అందిస్తున్నారాని.రైతులు ఎటువంటి లింకులు ఓపెన్ చేసి మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# సంతాన వేణుగోపాలస్వామి దేవస్థాన కమిటీ ఏకగ్రీవం

## -అధ్యక్షులుగా ఢిల్లి వెంకటేశ్వర్లు ఎన్నిక

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)

మండలంలోని కాకర్ల గ్రామ శ్రీ రుక్మిణి సహిత సంతాన వేణుగో పాల స్వామి దేవస్థాన నూతన అధ్యక్షులుగా ఢిల్లి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దేవస్థాన ప్రాంగణంలో గురువారం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా గ్రామస్తులు ఢిల్లి వెంకటేశ్వర ్లు,మరికొందరిని నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం మాజీ అధ్యక్షులు చెరుకుమల్లి కృష్ణయ్య చేసిన సేవలకు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.మాజీ చైర్మన్ కృష్ణయ్య తన పదవి కాలంలో దేవస్థానం అభివృద్ధి తోపాటు,దైవ కార్యక్రమాల నిర్వహణలో చేసిన కృషిని పలువురు ప్రశంసించారు. దేవస్థానం నూతన అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దైవ కార్యక్రమాలను, దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.కాకర్ల రుక్మిణీ సహిత సంతాన వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈనెల 14 హోలీ పర్వదినాన నిర్వహించు సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు, పలువురు మండల అధికారులు, ప్రము ఖులను ఆహ్వానించామని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లడి నరసింహారావు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్,జూలూరుపాడు సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చావా వెంకట రామారావు, ప్రత్యేక అర్చకులు ఆరుట్ల లక్ష్మణాచార్యులు,ఫణి రామాచార్యులు,పది మల రాంబాబు,కళ్యాణపు వెంకటప్పయ్య, చెరుకుపల్లి నవీన్,రాచబండి కృష్ణారావు, వెంకట నరసయ్య,జీడుగు రాఘవ, సొబ్బని శ్రీనివాస్, కోటేశ్వరరావు, కళ్యాణపు ప్రసాద్, అప్పయ్య, చంద్రగిరి రమేష్,సున్నం ప్రసాద్ డాక్టర్,అల్లాడి లింగరావు నరేష్, మిరియాల రమేష్, చిమట అర్జున్, లక్ష్మణ్, వేణు, కుంటి గొర్ల ముత్తి లింగం, కంపసాటి ముతేశ్వర రావు, అన్నపురెడ్డి గురుమూర్తి, పదిమల రామకృష్ణ, రాజబోయిన భాస్కర్, అశోక్, ఏరిదేశి వెంకటనారాయణ, చల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు మృతి..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).





రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు గురువారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని భీమునిగూడెం గ్రామ ల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అగ్గి రవి ( 42) బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి వెళుతున్న క్రమంలో పట్టణ శివారులో ఖమ్మం వెళ్తున్న డీసీఎం వ్యాన్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడికి తీవ్ర గాయాలు అవడంతో హుటాహుటిన సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ వైద్యశాలకు పంపించగా గురువారం మృతి చెందాడు. మృతుడి భార్య గతంలో పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ సర్పంచ్ , ప్రభుత్వ ఉద్యోగం రావడంతో సర్పంచ్ పదవికి రాజీనామా చేసి దమ్ము పేట మండలం మొండివార్రే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. మృతుడికి ఇద్దరు పిల్లలు పాప- బాబు ఉన్నారు. రెండు పంచాయతీ గ్రామాల్లో ప్రధానోపాధ్యాయుడు మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రధానోపాధ్యాయుడి మృతి పట్ల ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవంలో

# ఎడ్ల బండ లాగుడు పోటీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్ట.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామ ంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణమ హోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా కీ"శే"లు గొర్ల సత్యనారాయణ రెడ్డి(బుల్లిబాబు) జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు కార్యక్రమాన్ని ప్రారంభించినరు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఏ ఎం సీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోలీ పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## – బోనకల్ ఎస్సై మధుబాబు

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):




హోలీ పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు అన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమల్లో ఉన్నాయని ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వాహనాలపై గుంపులు గుంపులుగా తిరగడం పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో వుంటాయని పేర్కొన్నారు. హోలీ పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సిపిఐ (ఎంఎల్ ) పార్టీ నాయకులు అరెస్ట్..

## -ఖండించిన మాస్ లైన్ నాయకుడు పందురి వీరబాబు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –



సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాదు ధర్నా చౌక్ వద్ద జరిగే కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు బయలుదేరి వెళుతుంటే స్థానిక పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడటం సరైన పద్ధతి కాదని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని, మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరి స్తూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉందని ఆయన అన్నారు. ఈ దిశలోనే రైతులకు మద్దతు తెలిపే క్రమంలో కార్యక్రమానికి వెళుతుంటే పార్టీ నాయకులను అక్రమ అరెస్టులకు పాల్పడటం బాధాకరమని మాస్ లైన్ నాయకులు పందురి వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

# మహిళా సంఘాలు స్వయం ఉపాధి వ్యాపారాలు చేపట్టాలి

## – మట్ట దయానంద్ విజయకుమార్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:




మండల పరిధిలోని గౌరీగూడెం గ్రామం లో యేసుక్రీస్తు డ్వాక్రా గ్రూప్ లో ఆదిముల వెంకట లక్ష్మి ఇందిరా మహిళా శక్తి ద్వారా స్త్రీ టీ స్టాల్ ను గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించినారు.దయానంద్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు ద్వారా రుణాలు పొందిన మహిళా సంఘాలు స్వయం ఉపాధి వ్యాపారాలు చేపట్టాలి అని అన్నారు .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, కమల్ పాషా,ఐ కే పి అధికారులు, సత్తుపల్లి మండలం, గౌరీగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, డ్వాక్రా మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారత రాంబాబు, కొత్తూరు వెంకటేశ్వరరావు, పానుగంటి రాఘవులు, పెద్ద గొండ్ల పుల్లారావు, వల్లా రాంబాబు, లాకావత్ కృష్ణ, వస్త్రం, వీరబోయిన అప్పారావు, బొప్పి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మోడీ పాలనలో రాజ్యంగ సంస్థ ల నిర్వీర్యం ..

## -ఎర్రజెండా వీరుల జీవితం మార్గదర్శకం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి 13) మండలంలోని ఒక సమావేశంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, మాటల గారడీతో పాలన సాగిస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు. చీమలపాడు సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు నాగయ్య సంస్మరణ సభ మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది. నాగయ్య స్థూపాన్ని పి.సోమయ్య, జెండాను పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో పి సోమయ్య మాట్లాడుతూ కేంద్రం లోని మోడి ప్రభుత్వం కులమత ఉన్మాద చర్యలతో ప్రజలను విభజించి పాలన సాగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలను ఏమార్చి రాజ్యాంగ విరుద్ధంగా పాలన సాగిస్తుందన్నారు. పేదల బాధలు తీర్చటానికి పోరాడేది ఎర్రజెండా అని ఆ ఎర్ర జెండా కోసం తమ జీవితాలను అర్పించిన వీరులు ఆదర్శ జీవితం మార్గదర్శకమని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక కర్షక పేదలకు ఏకైక సిద్ధాంతం మార్క్సిజమని పేదల సమస్యల పరిష్కారానికి అదే ఆయుధమన్నారు. వ్యవసాయ కార్మికులు ,రైతులు ,గిరిజన, గిరిజనేతర పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాల్లో ఎరిపోతు నాగయ్య ముందుండి పోరాడారని గుర్తు చేశారు. పార్టీని శత్రువు దాడుల నుండి కాపాడడంలో



నిర్బంధాలను తట్టుకొని రక్షణ కవచంగా నిలబడ్డారని కొనియాడారు. చేతి పట్టిన ఎర్రని జెండాను తుది శ్వాస విడిచే సీపీఎం సిద్ధాంతం పై అపారమైన నమ్మకంతో ప్రజలకు సేవ చేశారన్నారు. నాగయ్య మార్గ లో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, సూరభాక ధనమ్మ, వల్లబోయిన కొండలరావు ,కల్తీ రామచంద్రయ్య, మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య ,కరపటి సీతారాములు, కరపటి రాంబాయి, రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, రేమల్ల వీరస్వామి ,భానోత్ కిషన్, రాచర్ల రణధీర్, బాదావత్ శ్రీను, బచ్చల బుజ్జమ్మ, శేరు లలితమ్మ, పుప్పాల రమ, భారత లక్ష్మి, మాచర్ల రమేష్, రేమల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు

### -ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యే వరకు గ్రూప్స్ నియామకాలు నిలుపుదల చేయాలి

### -కల్లూరు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు

కల్లూరుమార్చి13(సూర్య న్యూస్)

ఎస్సీ వర్గీకరణ ను A,B,C,Dలు గా వర్గీకరించి అసెంబ్లీలో తక్షణం చట్టం చేయాలని, ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్ 1, గ్రూప్ 2 వంటి ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ... పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ ల్లో A,B,C ,D వర్గీకరణ చేసి, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అలా జరిగితేనే సమ న్యాయం జరిగినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీ ఎస్ టౌన్ అధ్యక్షుడు ఆదూరి కిరణ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొక్కా వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, కొరకొప్పు



ప్రసాద్ ,ఖమ్మం పాటి బాబురావు,ఆదూరి రాజశేఖర్ , రావూరి సీతారాములు, కనకపుడి జయరాజు,కొత్తపల్లి వీరేందర్, చెరుకు పల్లి శేఖర్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి దేవదాసు, వేల్పుల వరదయ్య, మరియు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 16న కన్నెగంటి 'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ






ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, పాఠ్య పుస్తక రచయిత, ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలువారిన 'భుజం మీద భూమి' కవితా సంపుటిని ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు మువ్వా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ కాలేజీలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విమర్శకులు జి.లక్ష్మీనర్సయ్య, జిహెచ్ఎంఎ జిల్లా అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ హాజరై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ విమర్శకులు సైదులు ఐనాల సమీక్షించనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమానికి రచయిత్రి వురిమళ్ల సునంద, కవులు రౌతు రవి, వ్నేదగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, పోతగాని సత్యనారాయణ, యనగందుల దేవయ్య, నామా పురుషోత్తం, అమృతవర్షిణి జయరాజు, టిడబ్ల్యూఆర్ఎస్ లెక్చరర్ఎస్.రవికుమార్, సిపిఎం నాయకులు సిహెచ్ చలపతిరావు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కన్నెగంటి అరుణకుమారి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నర్సయ్య, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, కోంద్రు బ్రహ్మం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# గుండె పోటుతో వ్యక్తి మృతి (70)

### - నివాళులు అర్పించిన నామా ,సండ్ర, పోట్రు

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి 13. :



మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన గుర్రం నారాయణ బుధవారం గుండె పోటు తో మృతి చెందారు విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్రవెంకటవీరయ్య, మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ చరవాని ద్వారా వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కలుగజేశారు

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం (సూర్య బ్యూరో):



హోలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హోలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హోలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉపయోగించకుండా సహజమైన రంగులతో హోలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షిస్తూ మరోసారి హోలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా హోలీ రంగేళి

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్







ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు ముందస్తుగానే హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ హోలీ పండుగ సందర్భంగా వాడే రంగులు రసాయన రహితంగా పర్యావరణహితంగా శరీరానికి హాని కలిగించనివిగా ఉండాలని అన్నారు రసాయనాలు కలిపిన రంగులు వాడడం వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు వాటిపై అప్రమత్తత కలిగి ఉండాలని ఆనందంగా పర్యావరణహితంగా హోలీని జరుపుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హోలీ పండుగ వివిధ రంగుల మిశ్రమమని మనిషి జీవితంలో ఉండే అనేక రకాల అంశాలకు ఈ రంగులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్ని రంగులు కలిసిన ఇంద్రధనస్సు ఎంత అందంగా ఉంటుందో మానవ జీవితం కూడా అంత అందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్దతు ధర రాకపోవడంతో శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం వాయిదా



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట కనీస మద్దతు ధర రాకపోవడంతో వేలాన్ని వాయిదా వేశారు. గురువారం సంత ఆవరణలో ప్రారంభం అయిన సంత వేలం పాట కనీస మద్దతు ధర 1 కోటి 50 లక్షల రూపాయలకు ప్రారంభమైంది వేలం పాటలో కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన భూక్య వీరన్న, భూక్యా నాగేంద్రబాబు, బోడ శ్రీను,బానోత్ శంకర్ పాల్గొన్నారు. వేలం పాట చివరకు బోడ శ్రీను రెండు కోట్ల 35 లక్షల 70 వేలకు పాట పాడాడు. కానీ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు వేలంపాట రాకపోవడంతో వేలాన్ని జిల్లా పంచాయతీ అధికారులు వాయిదా వేశారు. మరలా తిరిగి ఈనెల 17 న సంత వేలం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సాయికుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సంత ఆవరణ చుట్టూ 144 సెక్షన్ అమలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డి ఎల్ పి ఓ రాంబాబు ఎంపీడీవో రవీందర్ ఏన్కూరు, తిరుమలాయపాలెం, కామేపల్లి, సింగరేణి మండల పంచాయతీ అధికారులు జివి నారాయణ, సూర్యనారాయణ, రవీంద్ర ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, మండల పరిషత్ సూపర్డెంట్ టి నరేంద్ర కొమ్మినేపల్లి పంచాయతీ సెక్రెటరీ శంకర్, వివిధ గ్రామాల సెక్రటరీలు ఫజల్, జి నెహ్రూ.వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడితో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**-జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రూప్ కుమార్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని రైతాంగం పాడి తో ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్.రూప్ కుమార్ సూచించారు.గురువారం మండలం లోని కట్టుకాచారం లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, గోపాలమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరం ను ప్రారంభించారు.ఈ శిభిరంలో వివిధ పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.15 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు.45 దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. లేగదూడల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మేలు జాతి గేదెల ద్వారా పాల దిగుబడి సాధించాలని అన్నారు. ఖనిజ. లవణ మిశ్రమము లు వాడటం వలన సూడి, పాడి గేదెలు కు మేలు జరిగి అధిక పాడిని ఉత్పతి చేయగలుగుతుందని అన్నారు.గోపాలమిత్రల ద్వారా రైతులకు అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు కోపాలమిత్ర సేవకులను సద్వినియోగించుకోవాలని చూపించారు.ఈ కార్యక్రమంలో శంకరయ్య, ఎం వెంకటేశ్వరరావు, రామారావు, గోపాల మిత్రులు బోయపాటి నారాయణ,నాగేశ్వరరావు వెంకట్రావు,నరసింహ రావు, తాజా భాష,నాగరాజు పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధనియాకుల హన్మంతరావుకు పిత్రు వియోగం

**-భౌతికకాయానికి నివాళులర్పించి అంత్యక్రియలలో పాల్గొన్న మువ్వ విజయ్ బాబు, , రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లి బాబుయాదవ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయి గూడెం పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తండ్రిగారైన ధనియాకుల వీరయ్య గారు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం గురువారం భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తదనంతరం జరిగిన అంత్యక్రియలలో మల్లి బాబు యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కన్న తండ్రి లేని లోటు తీర్చలేనిదని, వీరయ్య గారు చాలా సౌమ్యు లని, గ్రామంలో ఇప్పటివరకు ఎవరితో తగవు అనే విషయం తెలియదని అలాంటి వ్యక్తి లేని కుటుంబం చాలా దురదృష్టకరమని, ఆ బాధను ఎవరు పూడ్చలేదని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండబాల కోటేశ్వరరావు, దూళిపాల నాగేశ్వరావు, మండల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి దమ్మాలపాటి సత్యం, భూక్య నాగేంద్రబాబు షేక్ ఫతేమహమ్మద్, మద్దినేని రమేష్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, దొడ్డ మల్లేశం, పాటిబండ్ల ప్రసాద్ చల్ల మల్లయ్య బండి లక్ష్మీనర్సు అంతోటి అచ్చయ్య, తోటకూరి శివయ్య, వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి జిల్లా అంతటా ఏఐ విద్య అమలు

**-జిల్లాలో పది పరీక్షలకు 97 పరీక్షా కేంద్రాలు...**

**-16,500 మంది విద్యార్థులు**

**-జిల్లాలో పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం**

**-జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో వచ్చే ఆకడమిక్ నుంచి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విద్య ను అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర్ శర్మ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న కుత్రిమ విద్య ను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యం ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ...జిల్లాలో ప్రయోగత్మకంగా ఏడు పాఠశాలలో ఏఐ విద్య ను ప్రారంబించినట్లు తెలిపారు.పాఠశాలలకు కంప్యూటరు,ఇంటర్నెట్, విద్యార్థులకు హెడ్సెట్లను ఉచితంగా అందించి విద్యను నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యను పేరెంట్స్ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో విద్యాశాఖ సెక్రటరీ యోగిత రాణి,జిల్లా కలెక్టర్ ముజ్మిల్లా ఖాన్ సూచనలతో విద్యను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు జిల్లా వచ్చే జూన్ నుంచి అన్ని పాఠశాలలో విద్యకు శ్రీకారం చూపెట్టేందుకు వ్యాసంలో తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం 97 పరీక్ష కేంద్రాల్లో 16,500 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఇప్పటికే జిల్లాకు రెండు సెట్ పరీక్ష ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్కు చేరినట్లు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా ఆన్సర్ షీట్ 24 పేజీలతో కూడిన బుక్ లెట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.పది పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ గోపగాని రమేష్,మండల విద్యాధికారి బి చలపతిరావు,సింగారెడ్డి పాలెం ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు 750 కోట్లు కేటాయించాలి.. అన్నారపు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



రజకులు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారని జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశ పెట్టబోవు బడ్జెట్ కేటాయింపులో రజకుల అభివృద్ధి కోసం 750 కోట్లు కేటాయించాలని రజక వృత్తి దారుల సంఘం ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు డిమండ్ చేసారు.స్థానిక మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారపు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు ఆర్థికంగా రాజకీయపరంగా చాలా వెనకబడి ఉన్నారని వారిని ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిరవేర్చాలని ,వృత్తిని నమ్ముకొని వున్న ప్రతి ఒక్కరికీ రూ 5లక్షలు వడ్డీలేని రుణాన్ని ఇవ్వాలని అన్నారు.నేటికీ చాలామంది రజకులు గ్రామాలలో పట్టణాలలో వృత్తి చేసుకుంటూ జీవితం గడుపుతున్నారని చదువుకున్న రజక యువకులు జీవన ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, రజకులకు సొసైటీల ద్వారా ఆర్థిక ప్రయోజనం కల్పించాలని కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలకులు వెనుకబడిన రజకులను బీసీ జనాభా సర్వేలో బీసీలలో ఏ బి సి డి వర్గీ కరణ చేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తూ తౌరలో నియమించే నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలన్నారు. ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్తర తెలంగాణలో రజకులపై సాంఘిక బహిష్కరణలు దారులు జరుగుతున్న నేపథ్యంలో రజకులకు రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలన్నారు. అపార్ట్మెంటులో పనిచేస్తున్న రజక వృత్తిదారులకు కనీస వేతనం 21 వేల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం జీవోను తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రిలే నిరాహార దీక్షలు

**- ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియమకాలు చేపట్టాలి**

**-హమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు పసుమర్తి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మూడో రోజుకు చేరుకోవడం జరిగింది. ఈ నిరాహార దీక్షలకు సంఘీభావం తెలుపడానికి వచ్చిన అం ఆద్మీ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు పసుమర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేసి 59 ఉప కులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోళ్ళ సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాదాసి వెంకన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వడ్లమూడి ప్రసాదరావు, రాయబారపు సంజీవరావు, గట్టిగుండ్ల వెంకన్న, నేలకొండపల్లి గ్రామ అధ్యక్షుడు గుండె పొంగు శ్రీకాంత్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వారి కళ్యాణ వేడుకలు.



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని మల్లయ్య గూడెం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి వారి కళ్యాణము గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త మెండం బాల గురవయ్య, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పీఠం పైన మెండం లింగయ్య వారి దంపతులురాజు, మేఘన దంపతులు పీఠం పైన కూర్చొని కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. అనేకమంది భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తేజావత్ రామకోటి ,రాజేశ్వరి దంపతులు గ్రామ పెద్దలు శ్రీను జాని రెడ్డి వీరయ్య, భద్రయ్య, భాస్కరరెడ్డి, పవన్, ఉపేందర్ వీరయ్య వినోద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## దళిత స్పీకర్ ని అవమానించడం బాధాకరం

**-తీవ్రంగా ఖండించిన వియ్యం బంజర్ కాంగ్రెస్ పార్టీ నేతలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం పట్ల వివిం బంజర కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. దళిత స్పీకర్ ప్రసాద్ కుమార్ ని జగదీశ్ రెడ్డి అవమానించడం బాధాకరమని స్పీకర్ కు వెంటనే క్షమాపణలు చెప్పాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకతొట్టి కాంతయ్య ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేశారు. దళిత స్పీకర్ ప్రసాద్ కుమార్ ని ఏకవచనంతో సంభోదించి వ్యంగ్యంగా వ్యాఖ్యానించడం అవమానపరచడం పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కి తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, బుక్య ప్రసాద్, భుఖ్య పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో హెూళీ సంబురాల కోలాహలం














**ఖమ్మం (సూర్య బ్యూరో):**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం హెూలీ సంబరాలతో పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. ఒకరికొకరు సహజసిద్ధమైన రంగులు పూసుకుంటూ ఎంజాయ్ చేశారు. పాఠశాల మైదానంలో గన్నుల్లో రంగులు నింపి తమ స్నేహితులకు రంగులు పూస్తూ సరదా సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంతకాలంలో ప్రకృతి రమణీయతను సూచిస్తూ అనాదికాలం నుంచి హెూలీ సంబరాలను జరుపుకుంటున్నామని తెలిపారు. పురాణాల కాలంలో బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల వసంతంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వాతావరణ మార్పులతో చలికాలం నుంచి వేసవి కాలానికి ప్రవేశిస్తున్న తరుణంలో సహజ సిద్ధమైన రంగులను పూసుకోవడం ద్వారా శరీరం కొత్త వాతావరణానికి అలవాటు పడే విధంగా పూర్వకాలం నుంచి హెూలీ సంబరాలు జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని వివరించారు. తమ పాఠశాలలో హెూలీ పర్వదిన ప్రాముఖ్యతను తెలియ జేసేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మనదేశ విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు హెూలీ వేడుకలు ప్రతీకలు గా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సురక్షిత అంతర్జాల వినియోగమే ఉత్తమం

**-సిడబ్ల్యుసి సభ్యులు దండా లింగయ్య**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

అంతర్జాలాన్ని వినియోగించేటప్పుడు సురక్షితంగా ఆలోచించి వినియోగించాలని బాలల సంక్షేమ కమిటీ సభ్యులు దండా లింగయ్య పిలుపునిచ్చారు చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ స్నోప్ ఆర్డి ఆధ్వర్యంలో స్థానిక జలగం నగర్ లోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు మండల గ్రామ దీపికలకు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్) అంతర్జాలంలో బాలల లైంగిక వేధింపులు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బాలలు అంతర్జాలాన్ని వినియోగించినప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని హెచ్చరించారు. అంతర్జాల వినియోగం ఇప్పుడు తప్పనిసరి అయిందని కానీ సురక్షితంగా వినియోగించడం వలన మాత్రమే వారిని ఎటువంటి వేధింపులకు గురికాకుండా చూడగలమని అన్నారు కొన్ని రోజుల క్రితం సామాజిక మాధ్యమం ద్వారా ఖమ్మం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి పరిచయం అవడం వలన పశ్చిమ బెంగాల్ నుంచి ఒక బాలిక మన జిల్లాకు వచ్చిందని తెలిపారు. అంతర్జాలం సామాజిక మాధ్యమాలు పిల్లలపై ఎటువంటి ప్రభావం చూపుతాయో ఈ ఉదాహరణ ద్వారా మనకి స్పష్టమవుతుందని తెలిపారు పిల్లలు సాంకేతికతను సక్రమంగా వినియోగించడం ద్వారా వారి భవిష్యత్తు అద్భుతంగా రూపుదిద్దుకుంటుందని కావున తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి వారిని సరైన మార్గంలో నడిపించాలని హితవు పలికారు. బాలలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారు మరో అతిథి సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజుకు ఒక కొత్త విధానంలో బాలలు మహిళలు అమాయకులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చేటువంటి మెసేజ్లను వీడియో కాల్స్ ను లింక్ లను క్లిక్ చేయవద్దు అని వాటిని ఓపెన్ చేయడం ద్వారా కూడా మన అకౌంట్లో నగదును కాజేస్తారని అదేవిధంగా బాలలను మభ్యపెట్టి వారిని రకరకాలుగా వేధింపులు గురి చేస్తారని తెలిపారు ఆన్లైన్ మోసం జరిగిన విషయం గ్రహించిన వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే నగదును రికవరీ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని దీనిని గోల్డెన్ అవర్ గా పరిగణించవచ్చు అని తెలిపారు జిల్లా పోలీస్ సైబర్ సెల్ ద్వారా నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కావున ప్రజలందరూ ఈ అంశాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారుపోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది అంతర్జాలాన్ని వినియోగించి కూడా చేస్తున్నారని కావున బాల బాలికలు మహిళలు సామాజిక మాధ్యమాలలో వచ్చే రకరకాల ప్రకటనలు సినిమా అవకాశాలు మోడలింగ్ పర్యాటక రంగం తదితర మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100 లేదా 112 కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు స్నోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో తమ సంస్థ ద్వారా జిల్లా మరియు మండల స్థాయి స్టేట్ హెూల్డర్స్ కు అంతర్జాల వినియోగం పట్ల అంతర్జాలం ద్వారా బాలల లైంగిక వేధింపుల పట్ల వివిధ రకాల మోసాల పట్ల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామని ఎవరైనా వేధింపులకు గురైతే సంబంధిత అధికారులకు సమాచారాన్ని చేరవేసి బాధితులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు అంతర్జాలాన్ని సురక్షితంగా వినియోగించి మంచి లబ్ధి పొందాలని తమ సంస్థ లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో సుజాత యూత్ అంబాసిడర్స్ శ్రీ చందన సంధ్య భవాని ఐశ్వర్య మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పద్మ లత, శారద, ఖమ్మం రూరల్ మండలం గ్రామ దీపికలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడండి

**-అప్పులు చేసి చికిత్స పొందుతున్నారు**
**-డిప్యూటీ సి.ఎం.తో టీయూడబ్ల్యూజే**
**-సానుకూలంగా స్పందించిన భట్టి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో, అప్పులు చేసి చికిత్స పొందే పరిస్థితి నెలకొందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక ఇప్పటికే పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం వాపోయింది. గురువారం నాడు అసెంబ్లీ లాబిలో ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళింది. గత ప్రభుత్వం 2015లో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డులు కొంతకాలం ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, గడిచిన ఐదేళ్లుగా ఆసుపత్రుల్లో అవి చెల్లకపోవడంతో, అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పడరాని తిప్పలు పడుతున్నట్లు విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో సంతోషపడ్డారని ఆయన గుర్తుచేసారు. అయితే ఇంకా అది అమలుకాక పోవడంతో జర్నలిస్టులు నిరాశ చెందుతున్నట్లు ఆయన తెలిపారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని అమలు పరిచి, జర్నలిస్టుల అకాల మరణాలను ఆపేందుకు చర్యలు చేపట్టాలని విరాహత్ అలీ కోరారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి వారికి రక్షణ కల్పించేందుకు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, రాష్ట్ర విభజన తర్వాత ఆ కమిటీలు నిర్వీర్యమై పోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్ వేల్ఫేర్ ఫండ్ కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతో పాటు ఇతర కమిటీలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే వినతిపై డిప్యూటీ సియం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. యూనియన్ ప్రతినిధి బృందంతో త్వరలో సమావేశమై సమస్యలపై కులంకుశంగా చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ సియంను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, జర్నలిస్ట్ హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ జడ్పి చైర్మన్ కమలరాజు

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**



మండల పరిధిలోని బోనకల్, నారాయణపురం గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గురువారం పర్యటించారు. ఇటీవల అస్వస్థకు గురైన నారాయణపురం గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాకాని శ్రీనివాసరావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. అనంతరం బోనకల్ గ్రామంలో ఆర్మీ జవాన్ తనయురాలు అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీను, మాజీ జడ్పిటిసి బానోత్ కొండ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పారా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ కొరకు నిరసన దీక్ష చేపట్టిన ఎం ఆర్పి ఎస్ నాయకులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి ఎంఆర్పిఎస్ నాయకులు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ముందు తమ డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ సామాజిక వర్గం మరియు ఉపకులాలకి మూడు మంత్రి పదవులు ఇవ్వాలని అలాగే ఏబిసిడి వర్గీకరణ చేయకుండా గ్రూపు 1 గ్రూప్ 2 మరియు ప్రభుత్వ ఉద్యోగాల పరీక్ష ఫలితాలను వెలువడించకూడదని, భవిష్యత్తులో ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకూడదని జనాభా ప్రాతిపదికన ఏబిసిడి వర్గీకరణ చేసిన తర్వాతే ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ అయిన వెలువరించాలని మాదిగ సామాజిక వర్గం మరియు వారి ఉప కులాలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని, ఇప్పుడు దేశవ్యాప్తంగా బిజెపి పాలిత రాష్ట్రాలైన 20 రాష్ట్రాల్లో ఏబిసిడి వర్గీకరణ చేసి అక్కడ మాదిగ మరియు ఎస్సీ ఉప కులాలు అందరూ కూడా జనాభా ప్రాతిపదికన ప్రతిఫలాలు అందిస్తున్నారు, ఏదైతే సుప్రీంకోర్టు తీర్పించిందో ఆ తీర్పుని ఆధారం చేసుకుని అన్ని బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా వర్గీకరణ అమలు చేయడం జరిగింది అలాగే పక్కనున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఏబిసిడి వర్గీకరణ చేస్తూ అక్కడ జనాభా ప్రాతిపదికన వాళ్లకు రావలసిన రిజర్వేషన్ ను కల్పించటం జరుగుతుంది, మరి మన తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి ఈ విధమైనటువంటి చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన చేపట్టడం జరిగింది. మందకృష్ణ మాదిగ సూచన మేరకు సత్తుపల్లి ఎం ఆర్ పి యస్ మండల ఇంచార్జి గొల్లమందల ముత్తారావు మాదిగ, జిల్లా నాయకులు గోళ్లమూడి శ్రీనివాసరావు మాదిగ ,పరిగడుపు లక్ష్మణ్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు తగరం మేరీ, వంగూరి సుగుణ, ఇతర నాయకులు ప్రొద్దుటూరి నాగేశ్వరావు మాదిగ కోరారు, ఈ కార్యక్రమానికి సత్తుపల్లి బిజెపి మండల నాయకులు పాలకొల్లు శ్రీనివాస్, బాణోత్ విజయ్, మంద శివ మరియు జిల్లా నాయకులు అందరూ కూడా సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంకా మేకల రవి,కిన్నెర రాంబాబు,గద్దల బాలకృష్ణ పాల్గొన్నారు.

## రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'హెూలీ' వేడుకలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్లో హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హెూలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హెూలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతోరెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'హెూలీ' వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హెూలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హెూలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందుతూ చిన్నారులు చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతలతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హెూలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హెూలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ హిందు పురాణాల ప్రకారం హెూలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడుకోరికలను ధహింపచేసుకొని సమాజహితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింపజేసుకోవాలంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలకమంటూ విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ పనిచేస్తుందంటూ అందరికి హెూలి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, హెూలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులకు పండుగల యొక్క ప్రాముఖ్యతలను, మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులందరూ ప్రకృతి హితమైన రంగులను మాత్రమే ఉపయోగించాలంటూ రసాయనికి రంగులను వాడి కాలుష్యాన్ని కలుగజేస్తూ ప్రమాదాలకు గురికావొద్దంటూ జాగ్రత్తలను తెలియజేస్తూ అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియ ఒజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆనందతన్మయత్వం చెందుతూ చిన్నారులు చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతలతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హెూలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హెూలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ హిందు పురాణాల ప్రకారం హెూలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడుకోరికలను ధహింపచేసుకొని సమాజహితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింపజేసు కోవాలంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలకమంటూ విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ పనిచేస్తుందంటూ అందరికి హెూలీ పండుగ శుభాకాం క్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, హెూలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులకు పండుగల యొక్క ప్రాముఖ్యతలను, మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులందరూ ప్రకృతి హితమైన రంగులను మాత్రమే ఉపయోగించాలంటూ రసాయనికి రంగులను వాడి కాలుష్యాన్ని కలుగజేస్తూ ప్రమాదాలకు గురికావొద్దంటూ జాగ్రత్తలను తెలియజేస్తూ అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలి యజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్దతు ధర రాకపోవడంతో శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం వాయిదా



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** -ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట కనీస మద్దతు ధర రాకపోవడంతో వేలాన్ని వాయిదా వేశారు. గురువారం సంత ఆవరణలో ప్రారంభం అయిన సంత వేలం పాట కనీస మద్దతు ధర 1 కోటి 50 లక్షల రూపాయలకు ప్రారంభమైంది వేలం పాటలో కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన భూక్య వీరన్న, భూక్యా నాగేంద్రబాబు, బోడ శ్రీను,బానోత్ శంకర్ పాల్గొన్నారు. కానీ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు వేలంపాట రాకపోవడంతో వేలాన్ని జిల్లా పంచాయతీ అధికారులు వాయిదా వేశారు. మరలా తిరిగి ఈనెల 17 న సంత వేలం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సాయికుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సంత ఆవరణ చుట్టూ 144 సెక్షన్ అమలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డి ఎల్ పి ఓ రాంబాబు ఎంపీడీవో రవీందర్ ఏన్కూరు, తిరుమలాయపాలెం, కామేపల్లి, సింగరేణి మండల పంచాయతీ అధికారులు జివి నారాయణ, సూర్యనారాయణ, రవీంద్ర ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ టి నరేంద్ర కొమ్మినేపల్లి పంచాయతీ సెక్రెటరీ శంకర్, వివిధ గ్రామాల సెక్రటరీలు ఫజల్, జి నెహ్రూ.వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శుక్రవారం 14, మార్చి 2025

# సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి నిధుల మంజూరు

### ఎంపీ ఆర్ఆర్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన చీకటి కార్తీక్



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం 1కోటి 26లక్షల 50వేలు మంజూరైనట్లు యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తెలిపారు. సుజాతనగర్ మండలానికి రూ 48లక్షలు, చుంచుపల్లి మండలానికి రూ 29 లక్షలు, లక్ష్మిదేవిపల్లి మండలానికి రూ 49లక్షల 50వేలు చొప్పున ఈ మేరకు నిధుల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిధుల మంజూరు కోసం కృషి చేసిన ఎంపీ రామ సహాయం రాఘురాంరెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేస్తు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ 1కోటి 26లక్షల 50వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా సిమెంటు రోడ్లు మంజూరు చేసిన ఎంపీ ఆర్ఆర్ఆర్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసారు.

# జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జాగృతి జిల్లా అధ్యక్షులు పవన్ నాయక్ ఆధ్వర్యంలో జాగృతి వ్యవస్థాపన అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజుని పుష్కరించుకొని గురువారం పాల్వంచ జగన్నాథ పురంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందిరా కాలనీ లో గల యువసేన అనాథ శరణాలయంలో పిల్లలు, వృద్ధులతో కలిసి మొక్కని నాటి, కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకొని ఆశ్రమంలో అల్పాహారం అందజేశారు. అనంతరం పవన్ నాయక్ మాట్లాడుతూ ఒక మహిళగా మహిళా రిజర్వేషన్ బీసీల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అహర్నిశలు ఒక మహిళ అయినప్పటికీ కృషి చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీలకతీతంగా ప్రజా నాయకురాలు వీర వనితగా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కవిత తో కలిసి పని చేయడం చాలా గర్వంగా ఉందని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయండి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ లో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వేముల కార్తీక్ ఆదేశాల మేరకు పాల్వంచ మండల కేంద్రంలో ఆవిర్భావ సభకు సంబంధించి హలో పాల్వంచ... చలో పిఠాపురం పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం పాల్వంచ మండల అధ్యక్షులు కొండ దేవా గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ముత్యాల బ్రహ్మం మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జనసేన పార్టీ రోజు రోజుకు బలోపేతం అవుతుందన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో జనసేన పార్టీ కార్యకర్తలు ప్రజా సంక్షేమం కోసం సైనికుల లాగా పని చేసేందుకు ఎప్పుడు ముందుంటారని అన్నారు. సభకు పెద్ద ఎత్తున జన సైనికులు వీర మహిళలు మెగా అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండలం అధ్యక్షులు కొండ దేవా గౌడ్.టౌన్ ప్రెసిడెంట్ ముత్యాల బ్రహ్మం, మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం, భాస్కర్, బాలాజీ, సాయి తేజ్,ప్రసాద్, నాని తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్ ను కలిసిన మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు





### మున్సిపల్ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేత

### సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్

**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుజాత ని కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి శాలువాలు కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజా సమస్యలను వివరిస్తూ నాయకులు వినతిపత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కోతులు కుక్కల బెడద తీవ్రంగా ఉందని, తక్షణం వాటిని పట్టించి సుదూరంగా విడిచి పెట్టించాలని కోరారు. అట్లాగే రానున్న తీవ్ర ఎండాకాలం దృశ్య మున్సిపాలిటీలో అన్ని బస్తీల లో వార్డులలో మంచినీటి సమస్య ప్రజలకు రాకుండా చూడాలని కిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా ప్రజలను అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిధులు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న వివిధ వార్డుల్లో రోడ్లు డ్రైన్లు కల్వర్టులు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం ఏర్పాటు, అన్ని వార్డులు బస్తీలలో ఇంటి నెంబర్లతో కూడిన నేమ్ బోర్డులు, కరెంటు పోల్స్, ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల తొలగింపు, రాజీవ్ పార్కు తో పాటు తదితర సమస్యలను పరిష్కరించి కొత్తగూడం మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్, సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, మాజీ కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, మసూద్, పరమేష్ యాదవ్, తలుగు అనిల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, బాలిశెట్టి సుందర్ రాజ్, పీతాంబరం, బాల ప్రసాద్, సుందర్ లాల్ కోరి, పల్లపు వెంకటేశ్వర్లు, , బోసు, బండి రాజు గౌడ్, పాసి, జానీ పాషా, వాణి రెడ్డి, హైమావతి, పల్లపు వెంకటేశ్వర్లు, అమడగాని జయప్రకాశ్, హరి,రాజేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ సహనం దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

### ముస్లిం తమ సంపాదనల నుండి జకాత్ చెల్లించటం అవశ్యకం

### ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం ఇస్లాం మూలస్తంబాములో జకాత్ ముఖ్యమైనది ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ స్థానిక రామ టాకీస్ ఏరియా ఇబదూర్ రెహమాన్ మసీదు నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల ఉపవాస లక్ష్యమని ఇస్లాంలో నమాజ్ ఉపవాసం హజ్ ఎంత ముఖ్యమైనవో అలాగే జకాత్ కూడా ఒకటని సంపన్న వర్గాలకు చెందిన ముస్లింలు తమ సంపాదనలో నుండి రెండున్నర శాతం జకత్ చెల్లించటం అవశ్యకమని దీని ద్వారా నిరుపేదలకు చేయూత అందించడం జరుగుతుందని ఎవరైతే కడుపునిండా తిని తన పోరుగువాడు ఆకలితో అలమటించిన పట్టించుకోకుండా ఉంటాడో అతని ముస్లిం కాదని మహమ్మద్ ప్రవక్త (స. అ. సం ) బోధనలు మనకు ఆదర్శమని అన్నారు. రంజాన్ కు ఇంకో ప్రాముఖ్యత ఉందని రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని రంజాన్ కు దివ్య ఖురాన్ అవతరించిన నెల అని కూడా అంటారన్నారు అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీదు నిర్వాహకులు తో పాటు ఎండీ జమాల్, ఫరీద్, ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన గుండాల మండల అధ్యక్షుడిగా గుగులోత్ నగేష్ నాయక్ ఎన్నిక



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** సేవాలాల్ సేన గుండాల మండల అధ్యక్షుడిగా కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గు తండా నివాసి గుగులోత్ నగేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కాచనపల్లి గ్రామపంచాయతీ జగ్గు తండా లో సేవాలాల్ సేన సమావేశం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులుగా గూగులోత్ నగేష్ నాయక్ ను నియమించడం జరిగిందని అన్నారు. అనంతరం నియామక పత్రాలను అందజేశారు. త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలని నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు. గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడు వెంట ఉంటదని అన్నారు. మండల అధ్యక్షులు గుగులోతు నగేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్, బానోత్ కిషన్ నాయక్, బోడ శేఖర్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల రుణ సహాయ కొరకు లబ్ధిదారుల ఎంపిక






### హాజరైన 82 మంది దివ్యాంగులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం దివ్యంగులకు రుణ సహాయం కోసం లబ్ధి దారుల ఎంపికకు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఒక్క యూనిట్ కు 121మంది మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. మండలం నుంచి ముగ్గురి పేర్లు పరిశీలించి అర్హులైన ఒక్కరినీ రూ 50 వేల రుణ సహాయం కోసం ఎంపిక చేస్తామని ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి సమావేశంలో వెల్లడించారు. ఒక్క యూనిట్ కొరకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కోసం అధిక సంఖ్యలో 82 మంది దివ్యాంగులు హాజరయ్యారు. మిగిలిపోయిన దివ్యంగుల నుంచి అంగన్వాడీ టీచర్స్ ధ్రువ పత్రాలను సేకరించాలని ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసిరామ్,ఐసిడిఎస్ సిడిపిఓ సలోమి,సూపర్వైజర్లు లక్ష్మీ,నాగమణి పాల్గొన్నారు.

# సింగరేణిలో చీఫ్ సెక్యూరిటీ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పోస్టుల ప్రకటనను విరమించుకోవాలి

### జీఎం కు వినతి పత్రాన్ని సమర్పించిన అధికారులు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణిలో చీఫ్ మెడికల్ ఆఫీసర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం యాజమన్యం ఇచ్చిన ఉద్యోగ ప్రకటన ను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఎంఓ ఏఐ ఇల్లందు ఏరియా అధ్యక్షులు శివప్రసాద్ బృందం గురువారం ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రామస్వామి (ఏ ఎస్ ఓ), మోహన్ రావు (డీజీఎం), పర్సనల్ ఆఫీసర్, కృష్ణమోహన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జెకె ఓ సి, చిన్నయ్య వైస్ ప్రెసిడెంట్, కే శ్రీనివాస్ సెక్రటరీ, పవన్ జాయింట్ సెక్రటరీ,నారాయణరావు జాయింట్ సెక్రటరీ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీలలో ఇంకుడు గుంట నిర్మాణాలు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండల పరిధిలోగల 36 గ్రామపంచాయతీ లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామస్తులు, యూత్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామపంచాయతీకి ఒకటి చొప్పున ఇంకుడు గుంట నిర్మాణం చేపట్టడం జరిగిందని గురువారం ఎంపీడీవో గడదాసు రవీందర్ రావు తెలిపారు. అనంతరం మాట్లాడారు. రాబోయే రోజులలో భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉన్నందున, ప్రతి ఇంటి ఆవరణలో ఒక ఇంకుడు గుంట నిర్మాణం ,ఉపాధి హామీ ద్వారా ఖచ్చితంగా నిర్మించుకోవాలని, ప్రతి రైతు పొలంలో ఫారం పాడు నిర్మాణం చేపట్టాలని ,గ్రామస్తులను రైతులను కోరడం జరిగిందన్నారు. వీటి వలన వృధాగా పోయే నీటిని ,పై నిర్మాణల ద్వారా భూగర్భ జలాలు పైకి తీసుకురావచ్చు అని అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ. కాలింగ్ శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణకుమారి, క్షేత్ర సహాయకుడు భద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేశాకే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.గురువారం చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఎస్సి వర్గీకరణ చేయాలన్నారు. అప్పటివరకు రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల ఉద్యోగ ఖాళీలను ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యాకే భర్తీ చేయాలన్నారు. ముఖ్యంగా గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3, నియామకాలను నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణ అనంతరమే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వ తీరును ఎండగడతామన్నారు. ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ పాల్గొని నాయకులకు పూలమాలలు వేసి పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నారపోగు మధు, చాపలమడుగు రామరాజు, చాపలమడుగు లక్ష్మణ్, కొండ్రు వెంకటేశ్వర్లు, కాకటి నరేష్, కాకటి పుల్లయ్య, చాపలమడుగు జయరాజు, తదితరులు పాల్గొన్నారు.



# మూడవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ ఏంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు గంగపూరి శ్రీను ఆధ్వర్యంలో పాల్వంచ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ మండల నాయకులు విసంశెట్టి పూర్ణ , టీడీపి రాష్ట్ర నాయకులు కనకాల అనంత రాములు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కాకముందే గ్రూప్ ఆల్ ఫలితాలను నిలిపివేయాలని, ఎటువంటి ఉద్యోగా నియమకాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఆర్.పి.ఏస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య, ఏం.ఆర్.పి.ఏస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో కన్వీనర్ ఒంగూరి రామ్మూర్తి , తగరం గంగా రాజు, దాసరి యాకయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, బత్తిని యేసు, బద్ద పార్వతి, కటుకూరి శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు



**పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)–** పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో గల త్రివేణి పాఠశాలలో ముందస్తు హోలీ పర్వదినాన్ని అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. నేతాజీ నేతృత్వంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ఈ వేడుకలు కొనసాగించారు. వసంత ఋతువులో ప్రకృతి పులకరించే వర్ణశోభిత పర్వదినమే ఈ హోలీ పండుగ. అందరి జీవితాలలో వసంత రంగులు పూయాలని, పిల్లలకు ప్రకృతి పట్ల అవగాహన కల్పించే విదంగా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి. కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సి యచ్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ మండలంలో పలు ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర ఎస్ సి కాలనీలో కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి, ఆ ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కాంగ్రెస్ నాయకులు కోలేటి రాంబాబు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బంద్రుగొండలో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించిన నిమ్మల ప్రసాద దశదిన కర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ బర్ల వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పిలకా రమేష్, పైడిపల్లి మహేష్, పులి సత్యనారాయణ, కోలేటి రాంబాబు, బర్ల వెంకటేశ్వర్లు, కోలేటి ఆదిలక్ష్మి, వంగుర వెంకటేశ్వర్లు, బొంగిర శ్రీనివాస్, ప్రియాంక, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులనుఖండించండి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కిసాన్ సంయుక్త మోర్చా ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఏఐకేఎంఎస్ ప్రజా సంఘాల మండల నాయకులు ఎట్టి నరసింహారావు, మేకల వినోద్ లను టేకులపల్లి పోలీసులు అక్రమ అరెస్ట్ చేసిన విధానాన్ని ఖండించాలని కార్మిక సంఘాల సమాఖ్యరాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి . కల్తీ .వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని, పంట పండించే రైతులకు సబ్సిడీ ఇవ్వాలని, వ్యవసాయ నూతన చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ముందస్తు హోలీ సంబురాలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హోలీ సంబురాలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు .జ్యోతి రాణి గురువారము తెలిపారు. విద్యార్థులు, టీచర్స్ ఈ సంబురాల్లో పాల్గొని సంప్రదాయ రీతిలో పసుపు, కుంకుమలతో ఎలాంటి కెమికల్ ప్రభావం లేకుండా, ఈ ముందస్తు హోలీ పండుగ జరుపుకున్నారు. హోలీ పండుగ ప్రాముఖ్యత ను విద్యార్థులకు వివరించారు.ఇళ్ల దగ్గర అన్ని జాగ్రత్తల తో హోలీ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ జర్పల. పద్మ, నీరజా ,షారోన్, ఎండీమ్ కుక్, సరోజ పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం భాయి భాయి

## రంజాన్ ఉపవాస దీక్షను విరమింప చేసిన పురోహితుడు హరి గోపాల్ శర్మ





**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** హిందూ ముస్లింలు బాయ్ బాయ్ ...అనడానికి ఇది ఒక చక్కని ఉదాహరణ. ..ప్రతిరోజు ఉదయాన్నే ఇల్లందు పట్టణంలోని వివిధ దేవాలయాల్లో దేవతా మూర్తులకు ధూప, దీప నైవేద్యాలను ఆరగింపజేస్తూ, భగవద్గీత లోని అంశాలను బోధిస్తున్న ప్రముఖ పురోహితులు శ్రీమాన్ హరి గోపాల్ శర్మ సర్వమత సమానత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తి మసీదులో ఒక్కపొద్దును విడుస్తున్న ముస్లిం సోదరులకు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా హరిగోపాల్ శర్మ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఉండాలని, హిందూ ముస్లిం లు అందరూ భాయి భాయిగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని, సర్వమత సమానత్వాన్ని అందరూ పాటించాలని అన్నారు.

# జి.ఎస్.టి పన్ను రూ 22 లక్షలు చెల్లించాలని నిరుపేద కూలీకి నోటీసులు


GOVERNMENT OF ANDHRA PRADESH
COMMERCIAL TAXES DEPARTMENT

Office of the
Commercial Tax Officer,
Benz Circle, Vijayawada.

GSTIN: 37CKKPV6641Q1Z0
Dated: 04-03-2025

DIN3704032526045

URGENT NOTICE

Ref No:-1. Form DRC-7 issued from this office Dt; 16-10-2024 vide Ref No: 2022-23/ZD371024007800W

M/s. Bhagya Laxmi Enterprises, GSTIN: 37CKKPV6641Q1Z0., Vijayawada is a GST registered taxpayer. Business Address located at, 60-12-5, Ground Floor, Siddhartha Nagar, SBI Colony II, 4th Lane,Vijayawada, Krishna, 520010 and Residential Address at: 4-14, Temple Street, Chandrugonda, TGBAD, Telangana-507166, on the rolls of the Assistant Commissioner (ST), Benz Circle, Vijayawada. The registered tax persons are doing business as works contractors. On Scrutiny of returns ASSISTANT COMMISSIONER (ST), BENZ CIRCLE, VIJAYAWADA-2 DIVISION. Based on the Return Scrutiny certain deviations were identified as Variation in Comparison of turnover and tax as per E-waybill and GSTR-3B for the financial year 2022-23. Hence, the Dy.Assistant Commissioner (ST), Benz Circle levied tax, penalty and interest of Rs. **22,86,014**/-through this office DRC-7 dated: 16-10-2024 as detailed below.

**Details of Demand:**

| S.No. | Tax period | 2022-23 | | | |
|---|---|---|---|---|---|
| | | IGST | CGST | SGST | Total |
| 1 | Tax | 1599569 | 31147 | 31147 | 1661863 |
| 2 | Interest | 427545 | 8325 | 8325 | 444195 |
| 3 | Penalty | 159956 | 10000 | 10000 | 179956 |
| TOTAL DEMAND | | 2187070 | 49472 | 49472 | 2286014 |

**కూలీ పేరు మీద భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ పేరుతో గ్రానైట్ వ్యాపారం**

**తనకు తెలియకుండా పాన్ కార్డు, జిఎస్టి లైసెన్స్ జారీ కావడంతో బాధితుడు ఆందోళన**

**తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న బాధితుడు**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రెక్కాడితే డొక్కాడని నిరుపేద కూలీకి అక్షరాల రూ 22 లక్షల 86 వేల జి.ఎస్.టి పన్ను చెల్లించాలని షోకాజ్ నోటీస్ రావడం ఆ నిరుపేద కూలి ఒక్కసారిగా కంగుతిన్నాడు. భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ పేరుతో రూ 2 కోట్ల తో గ్రానైట్ వ్యాపారం నిర్వహించినందుకు గాను జి.ఎస్.టి పన్ను కట్టాలని నోటీసు రావడంతో ఆ నిరుపేద కూలి లబోదిబోమంటున్నాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన జానపాటి వెంకటేశ్వర్లు రోజు వారి కూలీ పనిచేసుకుంటాడు. పూర్తిగా నిరక్షరాస్యుడు అతని పేరుతో అతని ఇంటి చిరునామాకు ఈనెల 7వ తేదీన విజయవాడలో బెంజి సర్కిల్ లోని స్టేట్ జి.ఎస్.టి కార్యాలయం అసిస్టెంట్ కమీషనర్ పేరుతో ఒక రిజిస్టర్ పోస్టు వచ్చింది. అందులో భాగ్య లక్ష్మి ఎంటర్ ప్రజెస్ అనే సంస్థ పేరుతో మీరు చేసిన వ్యాపార లావా దేవిలకు సంబంధించి స్టేట్, సెంట్రల్ జి.ఎస్.టి పన్ను మొత్తం రూ. 22,86,014 చెల్లించాలని నోటిస్ లో ఉండటంతో సదరు కూలీ ఆశ్చర్యపోయాడు. అక్షరం ముక్క రాని నేను ఏంటి బిజినెస్ చేయడం ఏంటి తనకు నోటిస్ రావడం ఏంటి అని అవక్కయ్యాడు. నోటీస్ పంపించడమే కాకుండా జి.ఎస్.టి కార్యాలయం నుంచి ప్రతి రోజు ఫోన్లు చేసి డబ్బులు చెల్లించాలని వేధిస్తుండంతో బుధవారం జానపాటి వెంకటేశ్వర్లు మిత్రులు విజయవాడకు వెళ్ళి అరా తీశారు. జి.ఎస్.టి అధికారులు పంపించిన నోటిస్ లోపేర్కొన్న చిరునామాకు వెళ్ళి చూడగా అక్కడ ఎలాంటి కార్యాలయం లేదని నిర్ధారించుకున్నారు. దీంతో వెంకటేశ్వర్లు ఆందోళన చెంది తన బంధు మిత్రులను తీసుకొని విజయవాడకు వెళ్ళి ఆరా తీశారు. కొంత మంది వ్యక్తులు చంద్రుగొండ కు చెందిన జానపాటి వెంకటేశ్వర్లు ఆధార్ కార్డు ను సంపాదించి అతణ్ణి పేరుతో పాన్ కార్డును సంపాదించి, జి.ఎస్.టి నెంబర్ ను పొంది గ్రానైట్ వ్యాపారం నిర్వహించి ప్రభుత్వానికి కట్టాల్సిన జి.ఎస్.టి ని ఎగ్గొటిన్నట్లు ప్రాథమికంగా తెలిసింది. ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఒకే రోజు కోటి రూపాయాల గ్రానైట్ వ్యాపారం చేసి దానికి సంబంధించిన జి.ఎస్.టి పన్నును ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. వాస్తవానికి జానపాటి వెంకటేశ్వర్లు కు పాన్ కార్డు లేకపోవడంతో ఆరు నెలల క్రితం చంద్రుగొండలోని ఒక ప్రయివేట్ మీ సేవా కు వెళ్లి దరఖాస్తు చేసుకున్నాడు. అప్పటికే నీ పేరు మీద పాన్ కార్డు మంజూరు అయిందని మీసేవ నిర్వాహకుడు చెప్పడంతో ఖంగుతిన్నాడు. కొంతమంది ఒక పథకం ప్రకారం జానపాటి వెంకటేశ్వర్లు ఆధార్ కార్డును సంపాదించి అతనికి తెలియ కుండానే 2022లోనే పాన్ కార్డును పొంది తద్వారా జిఎస్టి నెంబర్ ను సంపాదించి అక్రమ వ్యాపారం చేసినట్లు తెలుస్తోంది.

### ప్రభుత్వమే తనను ఆదుకోవాలి - జానపాటి వెంకటేశ్వర్లు

తాను నిరుపేద కూలినని ప్రతి రోజు కూలి పనికి వెళ్తే గాని ఇల్లు గడవని పరిస్థితి నాది అలాంటిది.. నా పేరు మీద భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ కంపెనీ ఉందని దానికి సంబంధించి రూ 22 లకలు కట్టాలని రావడం నన్ను ఆందోళన కలిగించింది అన్నారు. అలాగే ప్రతిరోజు ఫోన్ చేసి డబ్బులు కట్టాలని హింసిస్తున్నారని.. అసలు ఇది ఏందో కూడా నాకు తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేసాడు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన సమస్యకు పరిష్కారం చూపాలని కన్నీటి పర్యంతం వై వేడుకుంటున్నాడు. అసలైన దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో సన్మానం

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గోదేండ్ల నాగశేషు నుఇల్లందు బీసీ అసోసియేషన్ లెజెన్ ఆఫీసర్ గా నియమించిన సందర్భంగా కోయగూడెం పిట్ ఆఫీస్ ఆవరణలో లీలా కృష్ణ అధ్యక్షతన ఇల్లందు బీసీ అసోసియేషన్ కమిటీ గజమాలతో ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానించారు. అనంతరం అసోసియేషన్ కార్యదర్శి యస్. వి. యస్. యన్. రాజు మాట్లాడారు. రెండు సంవత్సరాల నిరీక్షణ కాంగ్రెస్ పార్టీ ,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ బాలరాంనాయక్ కృషి ఫలితంగా సింగరేణి ఏరియా లలో ,లెజెన్ ఆఫీసర్ ని నియమించు కోవడం జరిగిందన్నారు. అసోసియేషన్ బలోపేతానికి, కమిటీలు వేసుకొని, బలోపేతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు, పులి పూర్ణచ%శీ%దర్ రావు, ట్రెజర్. యాదగిరి,కోయగూడెం మేనేజర్ సవారాభ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివశంకర్. యస్సి, ఎస్టీ లెజెన్ ఆఫీసర్ వుడెం బ్రహ్మం,యస్ ఓ. శ్రీకాంత్, ఏఐటీయూసీ వెంకటేశ్వర్లు ,సర్వర్, ఐఎన్ టియుసి అశోక్, భూక్యా నాగేశ్వరావు, శ్రీనివాస్, బాసు, సూరి, కోరిపెలి నాగేశ్వరావు, చారి,శివ తదితరులు పాల్గొన్నారు.



# విప్పపూలు రాలే వేళయింది.. వెళ్తున్నాం.. బై





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** గత మూడు నెలలుగా భద్రాచలం ఏజెన్సీలోని మండలాలలో మిరప కోతల పనుల్లో నిమగ్నమైన తెలంగాణ,ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని అటవీ గ్రామాలకు చెందిన ఆదివాసీలు విప్పపూలు రాలే సమయం రావడంతో మిర్చి కోతలకు బై చెప్పి తమ గ్రామాలకు పయనమయ్యారు. చిన్నా పెద్దా అందరూ కలిసి గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇసుక తిన్నెల్లో ఆవాసాలు ఏర్పాటు చేసుకొని అక్కడే ఉంటూ మిరప కోతలకు వెళ్ళి డబ్బులు సంపాదించుకున్నారు.విప్పపూలు రాలుతున్నాయన్న సమాచారం అందడంతో పనులకు స్వస్తి చెప్పి ఇళ్ళకు తిరుగుముఖం పట్టారు. విప్పపూవులు ఆ తర్వాత విప్ప కాయలను సేకరిస్తారు.విప్పపూవులను ఎండబెట్టి కొంత తమ గృహ అవసరాలకోసం దాచుకొని మిగతాది మార్కెట్ లో అమ్ముతారు.విప్ప కాయలను పగులగొట్టగా టెంక మధ్యలో ఉన్న జీడిని ఎండబెట్టి గానుగలో ఆడించి నూనెను తీస్తారు.ఈ నూనెను ఆదివాసీలు వంటలలో ఉపయోగిస్తారు.కూలిపనులతో పాటు విప్ప పూలు,తునికి ఆకు,గారబద్ద తదితర అటవీ ఉత్పత్తుల సేకరణ ఆదివాసీల జీవనంలో ప్రధాన భాగమయ్యింది.అందుకే విప్పపూలు రాలుతున్నాయని తెలియగానే వడివడిగా అడవిలోకి అడుగులు వేస్తున్నారు.

# సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఐఎన్.టి.యు.సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ గురువారం కలిసారు.ఈ సందర్భంగా ఉద్యోగులు పలు సమస్యలపై వివరించారు. అందులో ముఖ్యంగా మాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చేపించాలని , ఈపీ ఆపరేటర్లు సర్వేడ్ ఆఫ్ మిషనరీ వల్ల ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు.నూతనంగా మిషనరీ కొనుగోలు చేయాలని కోరారు. ఐఎన్టీయూసీ నాయకులు పై విషయాలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానం



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని కాకర్ల గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ రుక్మిణి సహిత సంతాన వేణుగోపాలస్వామి కళ్యాణానికి జూలూరుపాడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు నూతనంగా ఎన్నికైన దేవస్థాన చైర్మన్ ఢిల్లీ వెంకటేశ్వర్లు ఆహ్వానం అందించారు.మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఉరిమెళ్ళ పూర్ణచంద్రరావు కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. శుక్రవారం సాయంత్రం దేవస్థాన ప్రాంగణంలో జరుగు పూజా కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నేకంటి సతీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం,యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,జూలూరుపాడు మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు





**కొత్తగూడెం ి,సూర్య (మేజర్ న్యూస్)-** జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు కవితకు తెలియజేసారు.అనంతరం మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాప్తింపచేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత అని కొనియాడారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్సీ కవిత ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ భూక్యా సోనా, మాజీ కౌన్సిలర్ రుక్మెందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకే నాయకకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు దుడల బుచ్చయ్య, ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ (సంపు ), పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, నవతన్, పూల రవీందర్, బాచి, నిజాం, వినోద్, కరాటే శ్రీనివాస్, అచ్చ నరేందర్, నరకట్ల శేఖర్, పెయింటర్ రాజేష్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, నాగమణి, మునిలా, శివ, జయరాం, పెల్లి కుమార్, జానీ, శ్యాంసుందర్, దూడల కిరణ్, తుమ్మ వెంకటేశ్వర్లు, శివ, రాజు, నాగబాబు, రామకోటి, భువనగిరి శ్రీకాంత్, మహేష్, కొయ్యడ శీను, బంధుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక మైలారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు ఆధ్వర్యంలో ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏజిహెచ్ఎస్ అనంతోగు ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ హాజరై ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మొదటగా అఆల నుంచి మొదలుకొని ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఎంపీఎస్, జిపిఎస్, పాఠశాలలో తమ చదువులను దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఆరవ తరగతి జడ్పీ పాఠశాలకు మెట్టెక్కడం అభినందనీయమని వారన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, మీ గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్ రాజా, రామయ్య, రమేష్, రవి, లాలయ్య, కృష్ణ,లక్ష్మి నారాయణ, సోమ్లా, రాము, రామయ్య, సమ్మయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.ఓ

# అక్రమానికి అడ్డేది..



## పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తోలకాలు

## పట్టించుకోని పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు

**కరకగూడెం సూర్య( మేజర్ న్యూస్)-** మండలంలోని పెద్దవాగు నుంచి రాత్రి సమయంలో కొందరు దళారులు గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తోలకాలు తోలితే చర్యలు తీసుకోవాలనే నిభందనలు అమలులో ఉన్నప్పటికీ పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తోలకాలు తోలుతున్న సంబంధించిన అధికారులు పట్టించుకునే వారే కరువయ్యారు. రాత్రి సమయంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచే పెద్దఎత్తున ఇసుక తోలకాలు తోలుతున్న రెవెన్యూ అధికారులు, కూత వేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ పోలీసులు పట్టించుకోక పోవడంతో అధికారులకు ఇసుక అక్రమ మార్కుల నుంచి పెద్ద మొత్తంలో నగదు అందుతున్నట్టుగా ఉందని అందుకే అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి సమయంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుక తోలకాలు తోలుతుండటంతో ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మేము అధికార పార్టీ నాయకుడిని నాకు అడ్డు ఎవరూ లేరు అని



రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తోలకాలు తోలుతు లక్షల్లో నగదు సంపాదిస్తూ ప్రభుత్వానికి గండి కోరుతున్నారు. అధికార పార్టీ నాయకుడు అయితే వారి ఇష్టం వచ్చినట్లు పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తోలకాలు తోలవచ్చా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక తోలకాలు తోలుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఇసుక మాఫియాను అరికట్టాలి - పోలేబోయిన ప్రేమ్ కుమార్

మా గ్రామం ప్రక్కన ఉన్నటువంటి పెద్ద వాగులో ఇసుకను అక్రమంగా అనుమతులు లేకుండా అధికార పార్టీ అండదండలతో ఇసుకను ట్రాక్టర్లతో తోలుతున్నారు. ఇక్కడ అన్ని బోరుబావుల తో వ్యవసాయం చేస్తున్నాము. ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులతో భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయి ఈ విషయమై ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవట్లేదు ట్రాక్టర్లు తిరుగుతున్నప్పుడు దుమ్ము లేచి ఇళ్లలోకి పడుతుంది ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది దీనిని తక్షణమే ఇసుక మాఫియాను అరికట్టవలసిందిగా అధికారులను కోరుచున్నాము.

# ఈనెల 17 నుంచి గిరిజన హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె

## డైలీ వేజ్ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** జీతాలు తగ్గింపును వ్యతిరేకిస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాల లు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు మార్చి 17వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలంటూ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుల కే బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. సమ్మె ప్రచార కార్యక్రమంలో భాగంగా రేగళ్ళ ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. 1998 నుంచి అమలవుతున్న జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ కాదని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో 64 అమలు చేయడం డైలీ వేజ్ వర్కర్లకు తీవ్ర అన్యాయం చేస్తుందని కే బ్రహ్మాచారి విమర్శించారు. ఎక్కడైనా ప్రభుత్వాలు వేతనాలు పెంచాలి గాని కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలను తగ్గిస్తుందని ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని పేర్కొన్నారు. జీవో 64 అమలు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీలోగా ఆరు నెలల బకాయి వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించాలని లేదంటే 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, గిరిజన సంఘం లక్ష్మీదేవి పల్లి మండలం నాయకులు వెంకన్న, డైలీ వేజ్ వర్కర్లు మద్దెల పాపయ్య, బానోత్ రామ్ చంద్, రాములమ్మ, మోహన్ రావు, అంజమ్మ, గోబ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా హోలీ పండుగ జరుపుకోవాలి - సీఐ ముత్తిలింగం

## -హోలీ సందర్భంగా పోలీసు హెచ్చరికలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో హోలీ సందర్భంగా సత్తుపల్లి రూరల్ పరిధిలో పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. హోలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ.. పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనాలపై వెళ్లేవారి పైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సిఐ ముత్తిలింగం హెచ్చరించా రు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. హోలీ పండుగ రోజు శుక్రవారం మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారని సత్తుపల్లి రూరల్ సర్కిల్ పరిధిలో కల్లు దుకాణాలు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ ముత్తిలింగం హెచ్చరించారు.

# దివ్యాంగులు బస్ పాసులను సద్వినియోగం చేసుకోవాలి

## -సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి



**కల్లూరు మార్చి13(సూర్య న్యూస్):**

ఆర్టీసీ అందిస్తున్న 50% రాయితీతో కూడిన బస్ పాసులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి దివ్యాంగులను కోరారు. గురువారం మండల పరిధిలోని పేరువంచ గ్రామపంచాయతీలో రిటైర్డ్ టీచర్ కీసర.మోహన్ రెడ్డి ఆర్థిక సహకారంతో బస్సాసులను ఆమె దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణికులకు అనేక రాయితీలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆర్టీసీ బస్సులలో అర్హులైన దివ్యాంగులు ఈ బస్ పాసుతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ ,డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. దివ్యాంగులకు సహాయ పడాలి అనే సంకల్పంతో వారికి అందించే బస్ పాసులకు అయ్యే ఖర్చును తాను భరిస్తాను అని ముందుకు వచ్చిన దాత మోహన్ రెడ్డి నిఈ సందర్భంగా ఆమె అభినందించారు. సత్తుపల్లి వచ్చి బస్సాసులను తీసుకోవలసిన అవసరం రాకుండా వారి స్వగ్రామంలోనే ఆర్టీసీ వారు ఏర్పాటు చేసే బస్ పాస్ మేళాలో అర్హులైన దివ్యాంగులు అందరు పాల్గొని బస్సు పాసులను తీసుకోవాలని ఆమె కోరారు. ఈ బస్ పాస్ క్యాంపు నందు 55 మంది దివ్యాంగులు పాసులను పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, విలేజ్ బస్ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సిబ్బంది సాంసన్, ఎం.రత్నాకర్ , దాత కీసర మోహన్ రెడ్డి,కీసర.శ్రీనివాస్ రెడ్డి,మురళీ,కె.బన్నీ ,బి. వెంకటేశ్వరరావు, యేసుబాబు,తదితరులు పాల్గొన్నారు...

# ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం

## -జేవియర్ ప్రభుత్వ కళాశాలలో...




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ప్రభుత్వ కళాశాల జంతు శాస్త్ర విభాగం,భాగ్య హెల్త్ విభాగం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లోని కిడ్నీ డయాలసిస్ యూనిట్ ను క్షేత్రస్థాయి అధ్యయనానికి బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమం హాస్పిటల్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ లాల్ మాట్లాడుతూ ఎక్కువ మోతాదులో ఇష్టం వచ్చినట్టు పెయిన్ కిల్లర్స్ వాడడం, డాక్టర్ని సంప్రదించకుండా మనకు మనముగా మోతాదుకు మించి మందులను వాడడం, ధూమపానం, మద్యపానం, శారీరక వ్యాయామం చేయకపోవడం, సక్రమమైన ఆహార నియమాలు పాటించకపోవడం, మరికొందరిలో వంశ పారపర్యంగా కిడ్నీ సమస్యలు రావచ్చునని ఆయన తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు అని దానికి గల కారణాలను విద్యార్థులకు వారు వివరించడం జరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ విషయాల మీద ఎక్కువగా అవగాహన ఉండి వారి గ్రామాలలో విద్యార్థులు అవగాహనను తీసుకొస్తారని ఆయన కోరుకున్నారు. ఏ రకమైనటువంటి ఆహార నియమాలు తీసుకుంటే కిడ్నీ వ్యాధులు దరిచేరవో ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు కల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. అదేవిధంగా అక్కడ ఉండే డయాలసిస్ పేషంట్ల స్థితిగతులను విద్యార్థులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డయాలసిస్ ఇంచార్జ్ వినోద్ , కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకులు రవి కుమార్ , దండు వెంకటేశ్వర్లు , డయాలసిస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ట్రస్టు చైర్మన్ పోట్రు ప్రవీణ్ సహాయ సహకారాలతో- చలివేంద్రం ఏర్పాటు






**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 13 :**

పట్టణంలో గల చైతన్య హాస్పిటల్ ప్రాంగణంలో పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ వారు సహాయ సహకారంతో ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం ఈ చలివేంద్రాన్ని డాక్టర్ బీరవల్లి కృష్ణ చైతన్య ప్రారంభించారు అనంతరం ట్రస్టు వారు మీడియాతో మాట్లాడుతూ ఈ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు ఎటువంటి మంచినీటి కొరత గురించి ఇబ్బందులు తలెత్తకుండా వారు ప్రజలు సౌకర్యార్థం కొరకు ఇటువంటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య హాస్పిటల్ డాక్టర్ బీరవల్లి కృష్ణ చైతన్య యునోష్ కుమార్ అప్పిరెడ్డి పోట్రు కిరణ్ మహేష్ సాయి హాస్పిటల్స్ సిబ్బంది ఆటో యూనియన్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యోగాతో సాధారణ ప్రసవం

## - గర్భిణీ స్త్రీలకు యోగా థెరపిస్ట్ రామకృష్ణ శిక్షణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం, లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణీ స్త్రీలకు గర్భిణీ యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆదియోగి పరమేశ్వర యోగ అకాడమీ నిర్వాహకులు యోగా థెరపిస్ట్ చింత కింద రామకృష్ణ ప్రెగ్నెంట్ యోగా శిక్షణ ఇచ్చారు. ఈ ప్రెగ్నెంట్ యోగా చేయడం వలన గర్భస్థ మహిళలకు మానసిక దృఢత్వంతో ఆరోగ్యకరమైన సాధారణ ప్రసవం అవుతుందని డాక్టర్ కిరణ్ తెలిపారు. సుఖ ప్రసవానికి యోగా ఎంతగానో ఉపహరిస్తుందని పుట్టే బిడ్డ ఆరోగ్యవంతంగా పుడుతుందని తెలిపారు. గర్భవతులకు యోగ సాధన ద్వారా వారి శరీరము దృఢంగాను, ఆధ్యాత్మిక భావాలతో ఆరోగ్యవంతంగా మానసిక ప్రశాంతతో ఉంటారని వివరించారు. యోగా థెరపిస్ట్ రామకృష్ణ గర్భస్థ మహిళలకు సరళంగా, సులభమైన యోగాసనాలు, ప్రాణాయమాలు, మెడిటేషన్ శిక్షణను ఇచ్చారు. లంకాసాగర్ హాస్పిటల్ సిబ్బందిని గ్రామస్తులు, గర్భస్థ మహిళలు అభినందనలు తెలిపారు.

# హోరా హోరీగా సాగిన గొర్రె పొట్టేళ్ల పందాలు



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్ల పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి, అక్కమ్మ పేరంటాల రామలింగయ్య స్వామి తిరుణాళ్ళ మహోత్సవం సందర్భంగా గురువారం రెండు రాష్ట్రాల స్థాయిలో నాటు గొర్రె పొట్టేళ్ళ పందాలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ పోటీలో ప్రథమ బహుమతి ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన కోమటి రాజేష్ 15,000 వేల రూపాయలను , ద్వితీయ బహుమతి12,000 వేల రూపాయలను పెరుగు శివ కొల్లికోల్ల ఎన్టీఆర్ జిల్లా , తృతీయ బహుమతి 10,000 వేల రూపాయలను తోర్లపాడు ఎన్టీఆర్ జిల్లా, చతుర్ధ బహుమతి 8,000 వేల రూపాయలను తొర్లపాడు ఎన్టీఆర్ జిల్లా వారు గెలుపొ ందారు. ఈ బహుమతులను ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకట రెడ్డి, దాతలు, కమిటీ సభ్యులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఈద్గా స్థలం కేటాయించాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

వైరా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుమ్ముల్లా ఖాన్ వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎండార్స్ చేసిన లెటర్ ను కలెక్టర్కు అందించారు వైరాలో ముస్లింల కొరకు నిజాం కాలంలో (స్మశాన వాటిక) ఈద్గా పండుగలకు ప్రార్ధన చేసుకోవడానికి ఐదుఎకరాల స్థలం కేటాయించారని 1975 సంవత్సరంలో ముస్లిం జనాభా తక్కువ ఉండటం వలన అప్పటి జిల్లా కలెక్టర్ పార్థసారధి స్మశానవాటిక స్థలాన్ని ఫిషరీస్ కాలనీకి ఇచ్చారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటీగా ఏర్పడినందున అదేవిధంగా ముస్లిం జనాభా కూడా పెరిగిందని కావునా ఈద్గా పండుగలకు ప్రార్ధన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని జిల్లా కలెక్టర్ అయిన తమరు దరఖాస్తు ను పరిశీలించి స్థలం కేటాయించాలని విన్నవించారు కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని మసీద్ కమిటీ పెద్దలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ సొందు సాహెబ్, సయ్యద్ అన్వర్ మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్, షేక్ మీరా, షేక్ మీరా(కొండా) షేక్ రహిమాన్, గౌసుద్దీన్, సయ్యద్ అతావుల్లా, షేక్ గౌస్, రఫీ, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా నిర్వహించిన సంత వెంకటేశ్వర స్వామి కళ్యాణం..

**-కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణం...భారీగా తరలివచ్చిన భక్తజనం...దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ ఏర్పాట్లులి**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి,మార్చి 13)సింగరేణి(కారేపల్లి)మండల కేంద్రంలో గల సంత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కల్యాణ మహోత్సవం మంత్రోచ్చరణల మధ్య,మంగళ వాయిద్యాలు మోగుతుండగా స్వామి వారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు.అంతకుముందే స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు,ఆభరణాలను ధరించారు.రంగురంగుల పూలతో అలంకరించిన వేధిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం,కంకణ ధారణ రక్షాబంధన్,పాదపక్షాళన,జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ తంతును నడిపించారు.భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు బి.వాసుదేవ శర్మ, దేవేంద్ర ధోని శర్మ,బొల్లోజు సతీష్ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు.అనంతరం తలంబ్రాల ఘట్టం నిర్వహించారు.కళ్యాణ పీటల మీద భక్తులు సురేందర్ మనియార్-వందన,నాగేశ్వరరావు- రేవతి,శ్రీనివాసరావు-అనురాధ దంపతులు కూర్చున్నారు.వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు.దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కిటకిటలాడింది.కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను,అన్నదాన ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి నల్లమోతుల శేషయ్య,సహాయకుడు మూడు మోహన్-జ్యోతి,విగ్రహ దాత పెండ్యాల లక్ష్మీనారాయణ-నాగమణి లతోపాటు గ్రామ పెద్దలు,ప్రముఖ వ్యాపారులు,పాత్రికేయులు, మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి....

**-వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటాలు.....**

**-ఏ ఐ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు....**



**చింతకాని సూర్య మెజర్మెంట్స్:-** ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేసి కింటాకు 25 వేల రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మార్గం శ్రీను తాళ్లూరి యాదగిరి ఆధ్వర్యంలో ఏఐకేఎస్ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయం రంగంలో రోజురోజుకు పెరుగుతున్న పెట్టుబడుల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతు పండించే పంటకు కనీస మద్దతు ధర కల్పించి స్వామినాథన్ కమిటీ సిఫారసును అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం వల్లనే అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామన్న రేవంత్ రెడ్డి భూ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. రైతు సమస్యలపై ఏఐకేఎస్ నిరంతరం పోరాడుతుందని రైతులందరూ సంఘటితమై రైతు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న వైరాలో జరిగే మహాసభకు చింతకాని మండల రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అనంతరం ఏఐకేఎస్ చింతకాని నూతల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా దొబ్బల వెంగళరావు పదిమల్ల వెంకట నరసయ్య తోపాటు పదిమందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ఏఐకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు జిల్లా ఉపాధ్యక్షులు ఏపూరి రవీంద్రబాబు కూచిపూడి రవి పగిడిపల్లి ఏసు తాటి వెంకటేశ్వర్లు ఏఐటీయుసి నాయకులు తోట రామాంజనేయులు సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్ దూసరి గోపాలరావు రాసాల మోహన్ రావు పెరిక ప్రభాకర్ రావు గోగుల ఆది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నే సైలో బంకర్ సమస్యను పరిష్కారం చేస్తాం..

**-ఇబ్బందులు ను స్వయం గా పరిశీలించిన సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మట్ట దయానంద్.**

**-ప్రజలకు న్యాయం జరగకపోతే మేమే ముందుండి పోరాటం చేస్తాము -డాక్టర్ మట్టా దయానంద్**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలోని కిష్టారం గ్రామం వద్ద సింగరేణి సైలో బంక్ ద్వారా వస్తున్న కాలుష్యం వల్ల కిష్టారం గ్రామ ప్రజలు ప్రాణాలు పోతున్నాయి అని 32 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరం వద్ద కిష్టారం ప్రజలను సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , సింగరేణి జి ఎమ్ , సింగరేణి పి ఓ లు గురువారంనాడు కలుసుకున్నారు.సైలో బంక్ వద్ద వస్తున్న కాలుష్యన్ని మరియు సింగరేణి వల్ల కిష్టారం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులు ను స్వయం గా సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్లు పరిశీలించినరు.ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ కిష్టారం గ్రామ ప్రజలు తో మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం లో గెలిచిన నాడు నుండి ఈనాటి వరకు అవకాశం వచ్చినప్పుడల్లా అసెంబ్లీ సమావేశం లో మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు బట్టి తో, తుమ్మల తో, పొంగులేటి తో మీ సమస్యలు గురించి అను క్షణం మాట్లాడుతూనే వున్నారు అని సింగరేణి డైరెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీ మరియు జిల్లా మంత్రులకు నివేదిక అందిస్తారు అని త్వరలో నే కిష్టారం ప్రజల సైలో బంక్ సమస్య పరిష్కారం కోసం మాట్లాడతాము అని తెలిపీ కిష్టారం గ్రామం వద్ద వున్న సైలో బంకర్ ను పూర్తి సింగరేణి వాళ్ళు తీసి వేయ్యటం లేదా కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలను 2013 యాక్ట్ ప్రకారం ప్యాకేజి ఇవ్వటం గురించి ప్రభుత్వం తో మాట్లాడతాము అని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా రిలే నిరాహార దీక్ష విరమించండి అని తెలియజేసి కిష్టారం గ్రామ ప్రజలకు న్యాయం జరగకపోతే మేమే ముందుండి పోరాటం చేస్తాము అని డాక్టర్ మట్టా దయానంద్ కిష్టారం ప్రజలకు హామీ ఇచ్చినారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వీరబాబుకు కూసుమంచి జర్నలిస్ట్ ల ఆర్థిక సహాయం..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో వర్కర్ గా పని చేసిన కూసుమంచి మండలం గైగొళ్ళపల్లి గ్రామానికి చెందిన ఆడెపు వీరబాబు కు కూసుమంచి మండల జర్నలిస్ట్ లు అర్థిక చేయూతను అందించారు. గత కొద్ది నెలల క్రితం క్యాంప్ కార్యాలయ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆడేపు వీరబాబు తీవ్రంగా గాయపడ్డాడు. సుమారు నెల రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం డిచర్జ్ అయ్యి కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలో వైద్యసేవలు పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్య సేవల కోసం కూసుమంచి మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు గురువారం ఆయన నివాసానికి వెళ్ళి వీరబాబు ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పారు. అతనికి, ఆయన కుటుంబానికి సపోర్టుగా ఉంటామని భరోసా ఇచ్చారు. భవిష్యత్ లో జర్నలిస్టులకు చేతనైన సహాయం చేస్తామని హామినిచ్చారు. ఈ సందర్భంగా పెంద్ర అంజయ్య మాట్లాడుతూ మండలంలో కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు జర్నలిస్టులు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, గట్టుసింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, మాతంగి భార్గవ్, కొండా శ్రీనివాస్ రావు, సారబుడ్ల గోవిందా రెడ్డి, గరేనే నాగేశ్వరరావు, ఇరుగు శ్రీనివాస్ రావు, కొలికపొంగు సతీష్, పోశం నాగార్జున, భూక్యా రాజేష్, రాయబారపు రమేష్, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, వడ్డెబోయిన వెంకయ్య, మెడవరపు రాంబ్రహ్మం, వేముల జనార్థన్, కొమ్ము వెంకటేష్ పాల్గొన్నారు.

# లక్కినేని కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర...

**కల్లూరు మార్చి13(సూర్య న్యూస్):**



కల్లూరు పట్టణానికి చెందిన నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్కినేని కిషోర్ కుటుంబాన్ని గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు, కిషోర్ మాతృమూర్తి ఇటీవల కాలంలో మృతి చెందడంతో,శాంతమ్మ చిత్రపటానికి సండ్ర వెంకట వీరయ్య, పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించి, కుమారులు లక్కినేని. వెంకటప్రసాద్ ( విశ్రాంతి ఉపాధ్యాయులు), అడిషనల్ నిర్మల్ జిల్లా కలెక్టర్ లక్కినేని కిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు. లక్ష్మణరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, కొరకొ వ్వు.ప్రసాద్, షేక్ కమ్లి, పెనుబల్లి మండల బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, సోషల్ మీడియా సిహెచ్ కిరణ్ కుమార్, ఉబ్బన వెంకటరత్నం సయ్యద్ రావుఫ్, దార్ల నరసింహారావు, ఖమ్మం పాటి రమేష్, బీరెల్లి పురుషోత్తం, బానోత్ కృష్ణ, రామవరపు ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# గాదే సత్యం దశదినకర్మలో పాల్గొని నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి పట్టణ రాజకీయ సీనియర్ నాయకులు గాదే సత్యం దశదినకర్మ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అశ్రునివాళు లర్పించినరు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ రంగుల కేళి

## -రంగులతో వేసవి కాలానికి స్వాగతం..

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

హెూలీ.. ఆనందాల కేళి.. ఈ రంగుల పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతుంటారు. బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేసేందుకు ఇలాంటి కలర్‌ఫుల్ ఫెస్టివల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ సందర్భంగా హెూలీ విశిష్టత గురించి తెలుసుకుందాం.

**హెూలీ ఎప్పటినుంచి ప్రారంభమైందంటే..** హిందూ పురాణాల ప్రకారం, రాధా, క్రిష్ణులతో హెూలీ పండుగ ప్రారంభమైంది. చిన్నతనంలో కన్నయ్య రాధ ముఖానికి రంగు పూసి ఆటపట్టించేవాడు. యశోద కూడా కన్నయ్య సరదాల్ని చూసి నవ్వుతూ మురిసిపోయేదట. అలా అప్పటినుంచి ప్రతి సంవత్సరం హెూలీ జరుపుకునే సంప్రదాయం ప్రారంభమైంది. హెూలీ వేళ కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనం లోని పువ్వులతో, రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లుగా భావిస్తారు. ఇలా రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారు.

**హెూలికా దహనం..**

మరో కథనం ప్రకారం, రాక్షస రాజు హిరణ్యకశపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణు మూర్తిని స్మరిస్తుంటాడు. అది హిరణ్యకశపుడికి నచ్చదు. దీంతో ప్రహ్లాదుడిని మట్టుబెట్టాలని నిర్ణయించుకుంటాడు. దీంతో అతని రాక్షస సోదరి హెూళికను పిలుస్తాడు. ఆమెకు ఉన్న శక్తితో ప్రహ్లాదుడిని మంటల్లో ఆహుతి చేయాలని ఆమెను కొరతాడు. దీంతో ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని మంటల్లోకి దూకుతుంది. అయితే, విష్ణు మాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయపడగా, హెూళిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో చనిపోతుంది. హెూలిక దహనమైన రోజునే 'హెూలీ' అని పిలుస్తారనే ప్రచారం ఉంది. అందుకే కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళ 'హెూలిక' దహనం నిర్వహిస్తారు.

**డోలికోత్సవం..**

డోలిక అంటే ఉయ్యాల అని అర్థం. బాలకృష్ణుడిని ఫాల్గుణ మాసం, పూర్ణిమ తిథిలో ఉయ్యాలలో వేసినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో హెూలీ రోజున శ్రీకృష్ణుడి ప్రతిమను ఊయలలో వేసి 'డోలికోత్సవం' జరుపుతారు. ఈ హెూలి రోజున శ్రీకృష్ణుడు.. రాధను ఊయాలలో పెట్టి రంగులు పులిమినట్లు కూడా చెబుతుంటారు.

**రంగులతో వేసవి కాలానికి స్వాగతం..**

హెూలి పండుగ వేళ సహజమైన రంగులను జల్లుకోవడం వల్ల అందరూ సంతోషకరమైన అనుభూతిని పొందుతారు. అంతేకాదు హెూలికా దహనం మరుసటి రోజు నుంచే శీతాకాలానికి వీడ్కోలు పలికి.. వేసవికాలంలోకి అడుగుపెడతాం. ఈ సమయంలో రంగులను ఉపయోగించడం వల్ల మన చర్మంపై బ్యాక్టీరియా ప్రభావం తగ్గుతుంది.

**బద్ధకస్తులు చురుగ్గా మారతారు..**

శాస్త్రీయ పరంగా.. హెూలీ పండుగ సమయంలో వాతావరణంలో జరిగే మార్పుల వల్ల మనమంతా త్వరగా అలసిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీంతో మనం చాలా త్వరగా నీరసపడిపోతుంటాం. ఇలాంటి సమయంలో హెూలీ రంగులను జల్లుకోవడానికి వీధుల్లోకి రావడం వల్ల నీరసాన్ని అధిగమించొచ్చు. బద్ధకస్తులు కాస్త చురుగ్గా మారతారు. అంతేకాదు కాలనీల్లో, రోడ్లపైకి జనాలందరూ వచ్చి రంగులు చల్లుకుంటూ డిజే మ్యూజిక్, డ్యాన్సులు, పార్టీలు ఇతర కార్యక్రమాలను నిర్వహించడం వల్ల మీలో ఉత్సాహం పెరిగిపోతుంది.



**సహజ రంగులతో..**

హెూలీ పండుగ సమయంలో సహజ రంగులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే పూర్వకాలంలో హెూలీ పండుగలో రంగులను చల్లుకునేందుకు సహజ రంగులను వాడేవారు. ముందుగా ఎండిన పువ్వులను, ఇతర ఆకులతో కలిపి రంగులను తయారు చేసేవారు. అదే సంప్రదాయాన్ని ఇప్పటికీ ఉత్తర భారతంలో కొనసాగిస్తున్నారు. ఈ సహజ రంగులను మన శరీరంపై జల్లుకోవడం వల్ల చర్మ సమస్యల నుంచి బయటపడొొచ్చు

**హెూలీ వేళ పాటించాల్సిన జాగ్రత్తలు.**

హెూలీ పండుగ వేళ పొరపాటున కూడా రసాయన పదార్థాలు ఉండే రంగులను వాడొద్దు. వీటి వల్ల మీకు చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి సహజమైన రంగులతోనే హెూలీ వేడుకలను జరుపుకోండి. దీని వల్ల మీ చర్మం మరింత సౌందర్యంగా, ప్రకాశవంతంగా మెరిసిపోతుంది. హెూలీ పండుగ వేళ రంగులను చల్లుకునేటప్పుడు కళ్లలో పడకుండా చూసుకోండి. వీలైతే కళ్లజోడు వాడండి. ఒకవేళ పొరపాటున కళ్లలో రంగు పడితే వెంటనే చల్లని నీటితో కడుక్కోండి.

# నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని సోమ్లా నాయక్ తండకు చెందిన బానోతు బాలు భార్య బానోతు కాంతమ్మ దశదినకర్మకు వివం బంజర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, భుఖ్య ప్రసాద్, భుఖ్య పుల్లయ్య, యారం వెంకటేశ్వర్లు, హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఈడ కమలాకర్, ఐ శ్రీను, బెజవాడ మల్లికార్జునరావు, నాగరాజు, గుగులోతు రాము తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలు స్వయం ఉపాధి వ్యాపారాలు చేపట్టాలి

## - మట్ట దయానంద్ విజయకుమార్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని గౌరీగూడెం గ్రామం లో యేసుక్రీస్తు డ్వాక్రా గ్రూప్ లో ఆదిముల వెంకట లక్ష్మి ఇందిరా మహిళా శక్తి ద్వారా స్త్రీ టీ స్టల్ ను గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించినారు.దయానంద్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు ద్వారా రుణాలు పొందిన మహిళా సంఘాలు స్వయం ఉపాధి వ్యాపారాలు చేపట్టాలి అని అన్నారు .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, కమల్ పాషా,ఐ కే పి అధికారులు, సత్తుపల్లి మండలం, గౌరీగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, డ్వాక్రా మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# వివాహిత మహిళ అదృశ్యం

**భద్రాచలం, సూర్య మేజర్ న్యూస్**



వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన భద్రాచలం లో జరిగింది. భద్రాచలం పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీ కి చెందిన మనీష %ఎ/శీ% రాజేష్, వయస్సు 23 సంరాలు,ఈ నెల 4 వ తేదీన ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది. కుటుంబీకులు ఎంత వెతికినా మనీష ఆచూకీ లభ్యం కాలేదు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల భద్రాచలం పోలీసు స్టేషను 8712682160 నెంబరు కు తెలియచేయగలరు.

# మండల ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

## -తెలిపిన పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 13 :**



మండల ప్రజలకు హెూళీ పండుగ సందర్భంగా పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత చైర్మన్ పోట్రు ప్రవీణ్ ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు అందులో భాగంగా హెూళీ పండుగ ను పురస్కరించుకుని ప్రతి ఇంట ఆ భగవంతుని దయవల్ల సిరులు పండాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలు నడుమ ఈ హెూళీ పండుగ పర్వ దినాన్ని కుటుంబంలో ప్రతి ఒక్కరూ కూడా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆయన మండల ప్రజలు కోరారు ఈ కార్యక్రమంలో పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత చైర్మన్ పోట్రు ప్రవీణ్ పోట్రు కిరణ్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

# దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం పెనుబల్లి మండలంలో పర్యటిం చారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని సోమ్లా నాయక్ తండాకు చెందిన ఆధ్యాత్మిక గురువు బానోతు బాలు సతీమణి బానోతు కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె దశదినకర్మకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పెనుబల్లి బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, కనగాల వెంకట్రావు, వంగ గిరిజాపతి, పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజవత్ తావు నాయక్ లు హాజరై కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.